అల్లసానుగా పాల్గొంటి.
కవిరాజ ఎన్. ఎస్. పి వారి
"సిద్ధ మకరధ్వజ"
ఆరోగ్యపుష్టికి, శారీరకాంగ్యానికి, వీర్యవృద్ధికి, నపుంసకత్వ నివారణకు, అధిక సంతానోత్పత్తికి, వీర్యవృద్ధి, శుక్రస్తంభన, నరాల బలహీనత, మధుమేహ, ధాతుక్షయ, మూత్రపిండ వ్యాధులు, బాధలు, నీస్సత్తువ, బుద్ధి కాంన్యం మొదలగు వ్యాధులకు బాధపడుచున్నవారికి. కవిరాజ
ఎన్.ఎస్.పి & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1,19, లాయన్ స్ట్రీట్ కలకత్తా-1.

ఆంధ్రపత్రిక

300977

లిఫ్కో
ఆంగ్ల స్వబోధిని
తెలుగుద్వారా ఆంగ్లము నేర్చుకొనుటకు ఉత్తమ గ్రంథము.
* 504 పుటలు : మంచి పటములతో గూడినది.
* ధర రూ. 8-0; పోస్టుద్వారా రూ. 4-0.
THE LITTLE FLOWER Co., MADRAS-17 OF M. DAMODARAM & Co., APPAR BLDGS., MADRAS-1 OF HIGGINBOTHAMS LTD., MADRAS-2 OF THEIR RY. STALLS, OF H. O. & BRANCHES OF VENKATRAMA & Co.

The Andhra Patrika - Madras సంపుటం 43. సంచిక 283 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 16-1-1957 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

భవిష్యత్తులో విశ్వాసమే నేటి స్థితికి తరణోపాయం

భయం, ద్వేషంవల్ల వినాశనమేనని నెహ్రూ హెచ్చరిక

విశ్వభారతి ఆదర్శాలు అనుసరణీయాలని హితవు

శాంతినికేతనం, జనవరి 15: మానవసభ్యత, నాగరికత ఇప్పుడు సంకటస్థితిలో నడ్డాయని, ఈ స్థితిలోనుంచి బయటపడాలంటే భవిష్యత్తులో విశ్వాసంవుంచి పనిచెయ్యడం ఒక్కటేమార్గం అని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు విశ్వభారతి విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో మాట్లాడుతూ అన్నారు.

అటువంటి విశ్వాసం వున్నందువల్లనే మనిషి బ్రతుకుతాడు; బ్రతుకుతున్నాడు, అందువల్ల ఎటువంటి విలయం వాటిల్లినా ఎదుర్కొన గల్గుతున్నాడు అని గూడా ఆయన చెప్పారు.

ఇప్పుడు మానవసభ్యతకు భయం, ద్వేషం, అన్నవి మొప్పాన్ని తెస్తున్నాయి. ఇటువంటి భయంతో ద్వేషంతో ఏ వ్యక్తి అయినా, దేశమైనా సరే నాశనమైపోతారు. ఇప్పుడు బహుశాలలోను, బహుజనాలలోను ఇవి ఎలబడిని సాగిస్తున్నారు. ఏమిచేస్తే ఇవి తొలగిపోతాయో చెప్పడం కష్టం. కాని మానవుని భవిష్యత్తునందు విశ్వాసం వుంచి పనిచేసే ఈ చెడుదు తీరడానికి అవకాశం లభిస్తుంది అన్నారు.

ఈ సందర్భంలో ప్రధాన మంత్రి రవీంద్రుడు 1941 లో వ్రాసిన ఒక వ్యాసాన్ని ఉట్టంకించి ఈలా అన్నారు: 1941 లో గురుదేవుడు "సభ్యతలో సంకటస్థితి" అని ఒక వ్యాసం వ్రాశారు. బలం ఒక్కటే ధ్యేయంగా వ్యక్తులు, జాతులు ఆలోచనలు చేస్తూ వున్నందువల్ల ఈ స్థితి ఏర్పడుతున్నదని ఆయన అందులో అన్నారు. కొన్ని దేశాలు కలిసి, ప్రపంచంయొక్క సౌఖ్యానికి కావలసిన సంగతులను నాశనం చెయ్యడానికి పూనికవహిస్తున్నప్పుడు ఇటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. 1941 లో గురుదేవుడు వ్రాసిన ఆమాటలు అప్పటికన్నా, ఇప్పుడు ఎక్కువ నిజాలు అనిపిస్తున్నాయి.

జీవితాన్ని పరీక్షించవలసిన సమ్యక్ దృష్టి ఇప్పుడు నశించింది. ఇప్పుడు ఎక్కడచూచినా ద్వేషం, ఎక్కడచూచినా భయం కన్పిస్తున్నది. అటువంటి సందర్భంలో మానవుడు భవిష్యత్తులో విశ్వాసాన్ని కోలుపోతే అంతా నాశనమైపోతుంది. అందుచేత ఆ విశ్వాసం ప్రధానమై అందరిలోను వుండాలి. అప్పుడే ఈ స్థితిని తొలగబెట్టుకోనడం సాధ్యమౌతుంది.

ఈ స్నాతకోత్సవం ఉత్తరాయణ మైదానంలో జరిగింది. శ్రీ నెహ్రూ దీనికి అధ్యక్షత వహించారు. పశ్చిమ బెంగాలు గవర్నరు శ్రీమతి పద్మజా నాయుడు, ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్, ఉపాచార్యుడు ప్రొఫెసర్ సత్యేంద్రబోసు, ప్రొఫెసర్ మకోల నోబెల్ ప్రభృతులుగూడా ఈ సభకు హాజరైనారు. పండిత హరిచరణ్ బంధోపాధ్యాయ, శ్రీమతి ఇందిరాదేవి చౌధురాణి మహామహోపాధ్యాయ పండితి విధుశేఖర్ శాస్త్రిగార్లకు దేశికోత్తం (డాక్టర్ ఆఫ్ లిటరేచర్) పట్టాలను ఇచ్చారు.

విశ్వవిద్యాలయాధ్యక్షుడు ప్రొఫెసర్ సత్యేంద్రబోసుగూడా ఈ స్నాతకసభలో మాట్లాడారు.

డా॥ బిరుకోవ్ నిర్బంధం

లండన్ జనవరి 13: బిర్యుకోవ్ అనే సోవియట్ పౌరుణ్ణి నిర్బంధంలో వుంచవలసిందుకు బ్రిటిష్ ప్రభుత్వానికి రష్యా నేడు ఒక అధికారిక లేఖను పంపించింది.

శ్రీ బిర్యుకోవ్ ఒక డాక్టరు. ఈయన తాను ఇక్కడ ఆశ్రయం ఇస్తున్నట్లు బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రకటించింది. ఆయనను రష్యాకు వెళ్ళాలని లేదని గూడా ఈ ప్రకటనలో వుంది.

కాని రష్యా మాత్రం ఆయన్ను బలవంతంగా బ్రిటన్ నిర్బంధంలో వుంచుతున్నది. బ్రిటిష్ రక్షణ్య అధికారులు ఈ డాక్టరును వారాబాధలు పెట్టారని అంటున్నది

కృష్ణ ఉపనదిపై ఒక సరస్సు

జటప్రోలు కొల్లాపురం మధ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 15: మహబూబ్ నగరం జిల్లాలో జటప్రోలుకూ కొల్లాపురంకూ మధ్యనున్న కృష్ణ ఉపనదికి రు 15 లక్షల ఖర్చుతో ఒక ప్రాజెక్టు నిర్మాణం పథకాన్ని రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చారు. ఈ కొత్త ప్రాజెక్టు కింద అయిదువేల యెకరాలు సాగులోకి వస్తవి. ఈ ప్రాజెక్టు నిర్మాణం పని వచ్చే సంవత్సరం గాని, అప్పై సంవత్సరం గాని ప్రారంభమవుతుందని రక్షాదారులశాఖ మంత్రి శ్రీ మందుముల నరసింగరావు చెప్పారు.

ఈ విషయమై మంత్రి ఇంకా ఇలా అన్నారు: "ఈ ప్రాజెక్టు పరిశోధనకు ఇదివరకు రు 2 లక్షలు నెచ్చించారు. [illegible] వల్ల ఆ ప్రాంతంలోని [illegible] చాలా ప్రయోజనాలుంటవి."

ఉద్యోగుల జీతంలో నూటికి రు. 10 అద్దె

ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, జనవరి 15: రాజధానిలో ఆంధ్ర ప్రభుత్వం గృహవసతి సౌకర్యాలు గలుగచేసిన ఉద్యోగుల నెల జీతంలో నూటికి రు. 10 అద్దెగా వసూలు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్థికమంత్రి శ్రీ కళా వెంకటరావు ఈ సంగతి చెప్పారు.

1956 నవంబరు, డిసెంబరు మాసాలకు ఉద్యోగులు చెల్లించవలసిన అద్దెను అయిదు వాయిదాలలో చెల్లించవచ్చని ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించిందని కూడా మంత్రి చెప్పారు.

జాతీయ దృక్పథం అలవరచుకోవాలి

నెహ్రూ హితవు

కలకత్తా, జనవరి 14: దేశంలోని ప్రజలంతా జాతీయ దృక్పథం అలవరచుకోవాలనీ, సంకుచిత్వానికి తావు ఉండకూడదనీ, బెంగాల్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ నెహ్రూ అన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ దేశపునర్నిర్మాణం అనే బృహత్తర కార్యంలో కొంత పాత్ర వహిస్తున్నట్లు విస్మరించకూడదన్నారు. ప్రస్తుతం భారతదేశంలో ఇంజనీర్లకన్నా అధికంగా ఉపయోగపడే వారు ఎవ్వరూ లేరన్నారు. తమ ధ్యేయం ధనసంపాదనే కాదని వీరు గుర్తించుకోవాలన్నారు.

ఈ కళాశాలలో విద్యార్థినులు లేనందుకు శ్రీ నెహ్రూ విచారం తెలిపారు. స్త్రీలకు ఇంకుకు లేగిన ప్రోత్సాహం లేదనీ, పురుషులు మాదిరిగానే స్త్రీలు కూడా ఇంజనీర్లు కావాలనీ ఆయన అన్నారు. జాతీయ పరిశోధనాగారాలలో స్త్రీ పురుషులు కలసి కృషి చేస్తూంటేగా, రక్షణ రంగాలలో మాత్రం ఇలా ఎందుకు ఉండకూడదన్నారు.

నేతపనిలో శిక్షణ

ఖాదీ సంస్థ పథకాలు

న్యూఢిల్లీ, జనవరి 14: [illegible] నేతపనివారి జీవనోపాధి సౌకర్యాలు కలుగజేసేందుకు సరుకు, నేత, నూనెలు [illegible] ఇచ్చేందుకు, కొన్ని కేంద్రాలు ఏర్పాటు చేసే విషయం, [illegible] పథకాలను భారత ప్రణాళిక [illegible] ప్రభుత్వం [illegible] రూపొందించింది. [illegible] ప్రభుత్వం [illegible] గానికి రు 50 [illegible] ఇస్తుంది.

162000 [illegible]

రంజీ ట్రోఫీ క్రికెట్

ఆంధ్ర జట్టు గెలుపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

గుంటూరు, జనవరి 15: రంజీ ట్రోఫీ క్రికెట్ టూర్నమెంటులో ఇక్కడ జరుగుతున్న మొదటి రెండు మాచీలలో ఆంధ్ర జట్టు ఈ రోజున 7 వికెట్ల తేడాతో తిరుచినాపల్లి జట్టును ఓడించింది. [illegible] విరామ సమయానంతరం అయిదు నిమిషాలలో ఆట ముగిసినది.

సెమి ఫైనల్ లో ఆంధ్రకు, మైసూరుకు పోటీ జరుగుతుంది.

ఆంధ్ర జట్టు రెండవ ఇన్నింగ్సులో 8 వికెట్ల నష్టానికి 201 పరుగులుచేసి విజయం సాధించారు.

ఫైనల్ స్కోరు వివరాలు: తిరువాన్కూరు-కొచ్చిన్ 180, 185. ఆంధ్ర 171, 8 వికెట్లకు 201.

ఒక్క గ్రామంలో 500 శవాలు

ఇజ్రేల్ పైశాచిక కృత్యం

కైరో, జనవరి 14: దక్షిణసినాయ్ లోని నఖవల్ అనే గ్రామంలో సమితి దళాలకు 500 శవాలు దొరికాయని ఈ దళం ప్రకటించిందని పశ్చిమాసియా వార్తాసంస్థ తెలియజేసింది. ఆబూ సయీర్ లోని ఈజిప్టురాయబార ఉద్యోగులకు సమితి దళం ఈ వార్తను తెలియజేసింది. దక్షిణ సినాయ్ ప్రాంతంలోని ప్రజలను ఇజ్రేల్ సైనికులు చంపి, గ్రామాలను ధ్వంసం చేశారని రాయబార కార్యాల యోద్యోగులు తెలిపారని కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

దయాదాక్షిణ్యాలు లేకుండా అమాయిక ప్రజలను ఇజ్రాయిల్ హతం చేసి, అంతర్జాతీయ ఒప్పందాన్ని ఉల్లంఘించి నందుకు పరిశీలన జరపాలని ఈజిప్టు అధికారులు తెలిపారు.

5 వేల ఈ జిప్టు యుద్ధ ఖైదీలు

ఇజ్రేల్ పట్టుకొన్న ఐదువేల ఈజిప్టు యుద్ధ ఖైదీలను ఈ నెల 17 న ఈజిప్టుకు స్వాధీనం చేస్తారని సమితి దళం అనుబంధోద్యోగి శ్రీ కింగ్ గార్డనర్ తెలిపారు. ఎల్ అరిష్ పట్టణం సమితిదళం అధీనంకాగానే, పత్రికా ప్రతినిధులు కూడా ప్రవేశించ వచ్చునని ఆయన తెలిపారు.

మనదేశంలో తయారైన కొత్తరకం గ్లైడర్

న్యూఢిల్లీ, జనవరి 14: మొదటి సారిగా దేశంలో తయారైన ఉన్నత శ్రేణికి చెందిన ఒక గ్లైడర్ను (సెయిల్ ప్లేన్) నేడు పౌర విమానయాన శాఖ సలహాదారు శ్రీ యస్. నాథ్. ఇరాని ప్రదర్శించారు. దీని నమూనాను భారత ఇంజనీర్లే రూపొందించారు. పౌర విమానయాన శాఖకు చెందిన సాంకేతిక ఇంద్రంలో దీనిని నిర్మించారు. వైమానిక కోర్యోగులు, పురప్రముఖులు ఈ విమాన ప్రదర్శనలను తిలకించారు.

కంట్రాక్టర్లు అక్కర్లేదు

నందా నమ్మిక

ఖర్చులు కలిసివస్తాయి

హీరాకుడ్, జనవరి 14: కంట్రాక్టర్లకు స్వస్తి చెప్పటం ద్వారా, నదీ లోయ పథకాలను, అతి తక్కువ వ్యయంతో నిర్మించగలమన్న దృఢ విశ్వాసం, తమకు కుదిరిందని నీటి వనర్లు, విద్యుచ్ఛక్తి శాఖల ఇంజనీర్ల సమావేశంలో ప్రసంగిస్తూ, కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా చెప్పారు.

ఒక ఇంజనీర్ల సదస్సుకు ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ నందా ఇంకా ఇలా అన్నారు. "ఈ విశ్వాసంతోబాటు, యింకా మరికొన్ని [illegible] కేంద్ర జాతీయ నిర్మాణ సంస్థను నెలకొల్పవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. విషయమై అప్పుడే అవశ్యక చర్యలను కూడా వేసుకోవటం జరిగింది. త్వరలో ఈసంస్థ, చాంబల్ కాలవల నిర్మాణ పథకాన్ని నిర్వహిస్తుంది.

అస్తవ్యస్త పరిశీలన

"మొదటి పంచవర్ష ప్రణాళికలో కొన్ని పథకాలను తగువిధంగా పరిశీలన జరుపకుండానే ఆరంభించటం జరిగింది. ఈ చర్య అనేక అవకతవకలకు కారణం అయింది. వల్లమాలిన జాప్యాలు, ప్రణాళిక చరమదశలో తీవ్రమార్పులు, వ్యయం పెరుగుదల తదితర అనర్థాలు ఈ అస్తవ్యస్త పరిశీలన మూలంగానే తటస్థించాయి. ఇన్ని జరిగినా తుదకు ప్రయోజనాలు లోపించిపోయాయి: కాబట్టి యీపథకాలను తుణ్ణంగా పరిశీలించటం ప్రధానాంశము. ద్వితీయ ప్రణాళికలో రూపొందించిన వివిధ పథకాల పరిస్థితి గూడా అంత ప్రోత్సాహకరంగా లేదు. ప్రజాద్రవ్యం, పడేపడే నష్టంకాకుండా ఇంజనీర్లు తీవ్రంగా కృషిసాగించటం ముఖ్యమని, యీవిషయంలో ఇంజనీర్లు ప్రభుత్వంలో సహకరిస్తారనీ భావిస్తున్నాను."

ఈసమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి, 150 మంది పైచిలుకు ఇంజనీర్లువచ్చారు. ఈసదస్సు మూడురోజుల పాటు జరుగుతుంది.

హీరాకుడ్ డామ్ నిర్మాణం మూలంగా మెరికల్లాంటి ఇంజనీరింగ్ నిపుణులు తయారైనారనీ వీరు యిరత్రా, యిలాంటి పథకాలను సువాయాసంగా నిర్వహించ గలరనీ, చీఫ్ ఇంజనీర్ శ్రీతిరుమలై అయ్యంగార్ తమని వేదికలో పేర్కొన్నారు

భారత, పాక్ వాణిజ్య చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 14: భారత, పాకిస్తాన్ దేశాలమధ్య ఒక నూతన వాణిజ్య ఒడంబడికను రూపొందించే నిమిత్తం, ఉభయ ప్రతినిధి వర్గాలు రేపు యిక్కడ సమావేశమై చర్చలు ప్రారంభిస్తారు. భారత ప్రతినిధి వర్గానికి, కేంద్ర వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నాయకత్వం వహిస్తారు.

పాకిస్తాన్ వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ అబ్దుల్ మన్నాన్ అహ్మద్, ఆదేశ ప్రతినిధి వర్గానికి నాయకులు, నిన్న కరాచీ నుంచి రేపు వస్తారు. తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి శ్రీ అతాఉర్ రహ్మాన్ ఖాన్ ప్రభృతులు పాకిస్తాన్ ప్రతినిధి వర్గంలో సభ్యులుగా ఉన్నారు.

ఇప్పటి అనుభవాల్లో ఉన్న ఒడంబడిక గడువు యీ నెలాఖరులో తీరిపోతుంది.

కాశ్మీరుకు సమితి సేనలు

నూన్ పునరుద్ఘాటన

న్యూయార్కు, జనవరి 14: కాశ్మీరులోవున్న భారత పాకిస్తాన్ సైన్యాలను తొలగించి, అక్కడకు సమితి సైన్యాలను పంపి, జనవాక్యం జరిపించడం మంచిదని పాక్ విదేశాంగమంత్రి శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ నేడు ఇక్కడ విశదం చేశారు.

ఈసందర్భంలో ఆయన భారతప్రధానిని బహుధా నిందించారు. పాకిస్తాన్ నిర్మాణం శ్రీ నెహ్రూకు ఇష్టంలేదని, పాకిస్తాన్ మీద దండయాత్రకు కాశ్మీరును స్థావరంగా వాంఛిస్తున్నాడని, శ్రీ నెహ్రూ రష్యాకు, సైనాకు మిత్రుడన్న సంగతిని మరిచిపోరాదని ఈయన అన్నారు.

భారతదేశం, జనవాక్యానికి అంగీకరిస్తే, పాకిస్తాన్ బాగ్దాద్ సంధిలోంచి బయటికి వస్తుందా? అని ఒకరు అడగ్గా "ఎప్పుడూ రాదని శ్రీ నూన్ సమాధానం ఇచ్చారు.

పాకిస్తాన్‌లో యుద్ధ ప్రచారం

కరాచీ, జనవరి 13: పాకిస్తాన్ సరిహద్దుల్లో భారతదేశం సైన్యాలను సమీకరిస్తున్నదన్న పెద్ద ఎత్తు ప్రచారం పాకిస్తాన్‌లో ప్రారంభమైంది.

ఈ ప్రచారాన్ని పాక్ సమాచార మంత్రి సర్దార్ అమీర్ ఆజంఖాన్ రెండురోజుల క్రిందట మొదలుపెట్టారు. తర్వాత దాన్ని పాక్ అధ్యక్షుడు శ్రీ ఇస్కందర్ మీర్జా అందుకున్నారు. ఇప్పుడు "డాన్" మొదలైన పత్రికలు అందుకు పూనుకున్నాయి.

కాశ్మీర్‌పై అమెరికా బ్రిటన్ల వైఖరి మారదు

సమితి పరిశీలకుల భావం

న్యూయార్కు, జనవరి 13: కాశ్మీరు విషయంలో అమెరికా, బ్రిటన్‌ల విధానంలో ఎటువంటి మార్పుగాని రాకపోవచ్చునని, పూర్వపు సమితి తీర్మానాలనే అమలుజరపాలని ఇవి కోరగల వనినమితి పరిశీలకులు భావిస్తున్నారు.

ఇందుకు వీరు చెబుతున్న కారణాలు ఇవి. (1) పాకిస్తాన్ సుదీర్ఘ ప్రయత్నం చేస్తున్నవి. (2) ఈ రాజ్యాల సైనిక వ్యూహంలో పాకిస్తాన్ గూడా వుంది. (3) ఐసెన్ హోవర్ పశ్చిమ ఆసియా పథకం పాకిస్తాన్‌కు గూడా పనుతుంది.

ఐక్ విదాన మేమిటి?

అయితే ఐసెన్‌హోవర్ ఎటువంటి విధానాన్ని అనుసరిస్తాడు? అన్న ప్రశ్నను సూటిగా వేస్తే, వీరు ఏమీ జవాబు చెప్పలేకపోతున్నారు. ఇంతవరకు కాశ్మీర్ విషయమై అమెరికా, బ్రిటన్‌లు అనుసరిస్తున్న విధానం ట్రూమన్ విధానం. ఐసెన్‌హోవర్ అధికారంలోకి వచ్చిన తర్వాతి ఈ సమస్య దర్పకురాలేదు, అందువల్ల ఈయన విధానం ఏమిటో చెప్పడం కష్టం అంటున్నారు. కాని, సైనికమైన అవసరాలను, ఆలోచనలను పురస్కరించుకొని మాత్రం గూడా పూర్వం విధానంలో మార్పు వచ్చే అవకాశం కన్పించదని అని చెబుతున్నారు.

నూన్ ప్రచారం

ఇక ఈ సమస్యనుగూర్చి పాకిస్తాన్ విదేశాంగమంత్రి ఇక్కడ సాగిస్తున్న కృషి చాలామందికి అసహ్యాన్ని కలిగిస్తున్నది. ఆయన ఒకరిలో చెప్పిన మాట యింకొకరితో చెప్పకుండా, స్వవచో విధూతంగా ప్రచారాన్ని సాగిస్తున్నారు. కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి కాశ్మీర్ పశ్చిమరాజ్యాల చూడ్గులో వుండటం అవసరం అని కొందరితో చెబుతున్నారు. పాకిస్తాన్ సరిహద్దులలో కొండజాతి జనాన్ని తృప్తిపరచడానికైనా అమెరికా పాకిస్తాన్‌ను ఈ విషయంలో బలపరచాలంటున్నారు. కాశ్మీర్ నుంచి భారతసైన్యాలను వెంటేంగుకు అమెరికా అంతర్జాతీయ సైన్యాన్ని నిర్మించితీరాలని గూడా ఈయన వాదిస్తున్నారు. మరికొంతమందితో మాట్లాడుతూ, కాశ్మీర్ నుంచి భారత, పాకిస్తాన్ సైన్యాలు రెండింటిని తొలగించడంకోసమే తమ ప్రయత్నం అయినట్లు మాట్లాడుతున్నారు.

అసలు కీలకం

సమితి సభ్యులలో చాలామందికి ఈ సమస్య అసలు కీలకం అర్థంకాక పోలేదు. దాన్నిగూడా వారే చెబుతున్నారు. సమితి కాశ్మీర్ తీర్మానంలో "కమ్యూనిస్ట్ కాశ్మీర్ సంస్థానంలో పాకిస్తాన్ సేనల ఉనికి వల్ల తలెత్తిన పరిస్థితి నూరింది. పాకిస్తాన్ ఆ సైన్యాలను ఉపసంహరించడానికి అంగీకరించింది" అని వుంది. ఈ ఉపసంహారం అన్నదే అసలు సమస్య అంతా అని వీరు ఖచ్చితంగా పేర్కొంటున్నారు.

"గృష్టిక ఫలం"

కురుక్షేత్రం, జనవరి 14: గృష్టిక ఫలం ఒకసారి భుజిస్తే 2 నెలలవరకు ఆకలి వుండదు. దీని రుచి బంగాళాదుంపలవే వుంటుంది. ఈ పండ్లను సాధువులు, ఋషులు, తింటూ నెలల తరబడి తపస్సుచేస్తారు.

వైద్యరత్న కవిరాజ శ్రీ ప్రతాప్ సింగ్ ఈ పండును నేడు జరిగిన ఆయుర్వేద మహాసభలో చూపెట్టారు. ఈ ఫలవృక్షం ఎక్కువగా ఆల్మోరా జిల్లాలో కనిపిస్తుందట. ఒక్కొక్క చెట్టు ఐదు మణుగుల పండ్లను ఒక్కసారి ఇవ్వగలదు.

ఈమొక్క నొకదానిని రాష్ట్రపతి భవనం ఆవరణలోని మొగల్ విహారవనంలో నాటారని కూడా ఈయన చెప్పారు.

న్యూజిలెండ్‌కు ఈడెన్ ప్రయాణం

లండన్, జనవరి 15: మాజీ ప్రధాని ఆంతోనీ ఈడెన్ పతీసమేతంగా శుక్రవారంనాడు న్యూజిలెండ్ వెడుతున్నారు. న్యూజిలెండ్ ప్రధాని శ్రీ యస్. జి. హాలెండ్ ఆహ్వానంపై వీరు వెడుతున్నారు.

తూర్పు పాకిస్తాన్‌కు నిమ్నజాతి మంత్రి

ఢాకా, జనవరి 14: తూర్పు పాకిస్తాన్ మంత్రిమండలిలో సభ్యుడుగా శ్రీ గౌరచంద్రదాల ప్రమాణ స్వీకారం చేశారు. ఈయన నిమ్నజాతి సమాఖ్యకు నాయకుడు.

ఖమ్మంజిల్లా 'పాలేరు' అభివృద్ధి ప్రాంతాన్ని గత వారం రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఒ. పుల్లారెడ్డి పరిశీలించారు.

మానవాభ్యుదయానికే శాస్త్రం అంకితమయ్యేటట్లు చూడాలి

ప్రపంచ శాస్త్రవేత్తలకు నెహ్రూ విజ్ఞప్తి

వాల్తేరు, జనవరి 11: నవంబరు, డిసెంబరులో జరిగిన యం. డి. డి. గ్రీ పరీక్షలో మూడవ బ్రాంచిలో 782 సంఖ్యగల అభ్యర్థి మాత్రమే వుత్తీర్ణుడైనాడు.

కలకత్తా, జనవరి 14: "శాస్త్రపరిశోధనాగారాలలో ఏకాంతంగా కృషిచేస్తూ, ఈ శాస్త్ర పరిశోధనా ఫలితాలనీ అగ్రరాజ్యాలు తమ ఇష్టం వచ్చినట్లు వినియోగించడానికి అవకాశం కలుగచేసినంతలో, శాస్త్రవేత్తల కార్యక్రమం పూర్తికాదు; తమ పరిశోధనల ఫలితాలను మానవజాతి వినాశనానికి కాకుండా, వారి శ్రేయస్సుకే వినియోగం అయ్యేటట్లు కూడా చూడాలి" అని భారత శాస్త్రవేత్తల 44 వ సమావేశాన్ని ప్రారంభిస్తూ, ప్రపంచ శాస్త్రవేత్తలకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

మానవాభ్యుదయానికి శాస్త్రాన్ని వినియోగించి, శాంతి వాతావరణంలో ప్రపంచ ప్రజలు జీవించడమా, మానవ నాశనానికి శాస్త్రాన్ని వినియోగించి, వినాశనం పొందడమా ఇప్పుడు తేల్చుకోవలసి ఉందని కూడా ఆయన అన్నారు.

"ప్రపంచ శాంతిని పరిరక్షించడంలో శాస్త్రజ్ఞులంతా సహకార, సహన, సానుభూతులతో వ్యవహరించాలి. సత్యాన్వేషకులలో శాస్త్రవేత్తలు మొట్టమొదటివారు. కాని తన కృషివల్ల కలిగే ఫలితాలకు - అందులోనూ మానవజాతిపై అత్యంత ప్రభావం కలిగిన వాటికి- దూరంగా ఉండి సామాన్య మానవుడే కాదు, శాస్త్రవేత్తకూడా తాను నిర్మించుకొన్న భవనంలో నివసించలేడు. నైతికసూత్రాల పరిహద్దులను ప్రస్తుతం శాస్త్రం అతిక్రమిస్తోందనుకుంటాను. ఈ నైతిక సూత్రాలతో శాస్త్రానికి సంబంధం లేకపోతే, మానవుడు తన హస్తగతమైన శక్తిని దురాగతాలకు వినియోగిస్తాడు. హింస, అసహనాలకు శాస్త్రం కట్టుబడితే, ప్రపంచానికి మహాపచారం కలుగుతుంది. శాస్త్రం అనే ఆలయానికి ప్రయాణంచేసే శాస్త్రజ్ఞులంతా ఒక్క విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈ ఆలయాలు సహనానికీ, సానుభూతికీ ఆలవాలం కావాలి. తాము కనుగొనే విషయంకన్నా, మహత్తర విషయాలెన్నో ఉన్నాయనే విషయాన్నికూడా శాస్త్రజ్ఞులు జ్ఞాపకం ఉంచుకోవాలి. తమలోనేకాక, మరికొంతమందిలోకూడా సత్యం అనే ధర్మం ఉందని వారు గ్రహించాలి. ఈ ధర్మంపై ఎవ్వరికీ గుత్తాధికారం లేదు."

ఇతరుల విశ్వాసాన్ని గౌరవించాలి

"ప్రజలు ఎవరిమటుకువారు ఋజువుగానే ప్రవర్తిస్తున్నా మనుకొంటారు. ఈ అనుకోవడం అనుకోవడంగా వుండిపోతే, కలిగే చిక్కు ఏమీ లేదు కాని తాము సత్యంఅనుకొన్నదాన్ని ఇతరులపై బలవంతంగా రుద్దడానికి ప్రయత్నిస్తే వివాదాలు చెలరేగుతాయి. ఇలాంటి వివాదాలే శక్తివంతమైన రాజ్యాల మధ్య రేగితే, నాశనం అధికంగా ఉంటుంది. అందువల్ల ప్రజలంతా కొంత సహనంతో ప్రవర్తించాలి. సత్యం అంతా మనసొమ్మేకాదనీ, అది ఇతరులవద్ద కూడా వుండవచ్చుననీ గ్రహించాలి. ఇతరుల భావాలను, జీవిత విధానాలను మనం అర్థం చేసుకోలేకపోయినా, వాటికి గౌరవం ఈయడం నేర్చుకోవాలి. ఈ సందర్భంలో 2800 సంవత్సరాల క్రితం అశోకుడు చెప్పిన మాటలు గుర్తుంచుకోవాలి. అప్పటాయన మతం గురించి మాత్రమే మాట్లాడే ప్రజల నుద్దేశించి ఇలా చెప్పాడు 'నీ విశ్వాసాన్ని నీవు గౌరవిస్తున్నప్పుడు, నీతోభేదంనే వారి విశ్వాసానికి కూడా గౌరవం ఈయాలి. ఇందువల్ల నీ విశ్వాసానికి బలంచేకూరి, ఇతరుల గౌరవాన్ని పొందుతావు.' ఇదేవిషయాన్ని రాజకీయ, ఆర్థిక, సాంఘికరంగాలకు కూడా వర్తింపచేయాలి."

సంకుచిత దృక్పథం హానికరం

"తక్కిన రంగాలలో మాదిరిగానే శాస్త్రరంగంలో కూడా సంకుచిత దృక్పథం అధికంఔతోంది. ఇదిఎంతో హానికరమైనదవుతుంది. శాస్త్రజ్ఞులు కొనుగొన్న అయుధాలను నాశనంకోసం వినియోగించే సమయంలో ఈ సంకుచితత్వం మరీ దారుణం. ఇందువల్ల శాస్త్రజ్ఞులపై ఎంతో బాధ్యతఉంది. వీరు ప్రజలకు అనేక మంచి విషయాలను అందజేశారు. ఇంకా అనేకమంచి విషయాలను అందజేస్తారు. ఇందులో అనుమానం ఏమీ లేదు. కాని, సత్యాన్నీ, శక్తి ఉత్పత్తి అవకాశాలను కనుగోవడంతో తన కర్తవ్యమై (గ్ న సేసీ 4 కాలం చూడుడు)

టేకు, కలపసామానులేం ప్రకటన

కర్నూలుజిల్లా, నందికొట్కూరు తాలూకా వెలుగోడు గ్రామము ఫారెస్టు రేంజి ఆఫీసు ఆవరణలో సుమారు 30,000 ఘన అడుగుల టేకు మొద్దులు, అనేక సైజులలో 28-1-57 తారీఖు మధ్యాహ్నము 1 ఘంటకంటియమున్న, అవసరమైనయెడల తదుపరి దినములలోను, కర్నూలు, గుంటూరుజిల్లా అటవీ శాఖాధికారిచే బహిరంగముగా వేలం వేయబడును, అని తెలుపుచైనది.

బి. ఆర్. రామభద్రయ్య,
వంజ్యాల 4-1-57 } జిల్లాఫారెస్టు ఆఫీసరు, కర్నూలు సెక్షనుడివిజను.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ముఖ్య పట్టణములలో బ్రాంచీలు యిచ్చెదము. వలయువారు మాకు వ్రాయవలయును.

చన్నాప్రగడ ఆయుర్వేదిక్ ఫార్మసీ రాజమండ్రి

సింధియా
రంగూన్/మద్రాసు
ఎం. వి. "సోనావటి"

పై స్టీమరు ప్రయాణీకులతో 15-1-57 సాయంత్రము 6 గంటలకు కర్నూలు నుండి మద్రాసుకు చేరనున్నది.

స్టీమరు వచ్చిన వెంటనే సౌత్ స్టేషన్ వద్ద ప్రయాణీకులు దిగుటకు ఏర్పాటు చేయబడును.

ఏజెంట్లు:
కె. వి. షేక్ మహమద్ కాదర్ & కంపెనీ,
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1.
తంతి "JALANATH"
టెలిఫోన్ నెం: 4972/8.



AT LESS THAN HALF PRICE
ONLY FOR 15 DAYS MORE
ALL WATCHES MADE BY
FAMOUS FACTORIES
EACH GTD. 10 YEARS
FREE—One Wrist Watch on purchase of 3 Wrist Watches at a time, one Pocket Watch on 2 Wrist Watches & one Fountain-pen on purchase of one Wrist Watch

POCKET WATCH 26/- 11/-
REDDIUM POCKET WATCH 33/- 13/-
GERMANY TIME PEACE 36/- 13/-
SUPERIOR ALARM 52/- 15/-

NO. 66 SIZE 6¾"
21 JLS WATER PROOF CHROME 7/- 36/-
21 JEWELS " ROLD.GOLD 8/- 39/-
15 JEWELS WATER PROOF 8/- 32/-

NO. 555 SIZE 8 3/4"
21 JLS. WATER PROOF CHROME 8/- 38/-
21 JEWELS " ROLD. GOLD 9/- 44/-
17 JEWELS WATER PROOF 7/- 35/-

NO. 5696 SIZE 7 3/4"
15 JEWELS ROLD GOLD 8/- 33/-
15 JEWELS " 10 MICRONS 8/- 36/-

NO. 500 SIZE 7 3/4"
15 JEWELS ROLD GOLD 8/- 32/-
15 JEWELS " 10 MICRONS 8/- 35/-

NO. 961 SIZE 10 1/2"
5 JEWELS ROLDGOLD 4/- 19/-
15 JEWELS ROLDGOLD 6/- 28/-
H. DAVID & CO.
POST BOX No 11424. CALCUTTA

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 15:

బంగారు పండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్డుబొమ్మ	
సెల్సుటాక్సుతో సహా	రు. 68-12-0
పెట్లాబంగారం తులం	రు. 108-0-0
మూస బంగారు	రు. 105-12-0
నీముపండి తులం 100 కి	రెడి 182-0-0
చిల్లర ధర	రు. 1-14-0

నేరుశనగ

(551 పౌ॥ 1-కి ఎక్సుకోస్తా గిడ్డంగులు మెషిన్ సెల్సుటాక్సుతో సహా, డిసెంబరు	రు. 155-161
పేరుశెనగనూనె ఎక్సుపెల్లర్ బిలో 3% 500 పౌ.) రెడిచిల్లరధర	322
టెంకాయనూనె (37½ పౌనులు సెల్సుటాక్సు అదనం, అంబుమార్కు	రు. 30-4-9
ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా	31-0-9
రాజా	రు. 30-4-9

ఆముదం

తిరుపత్తూరు (500 పౌ.)	రు. 360-0-0
సేలం 'లోటస్ స్వస్తిక్' బ్రాండు 37½ పౌ.	27-8-9

వంచదార

సామర్లకోట (2 అందరు)	90-0-9
నెల్లికుప్పం	90-5-9

న్యూయార్క్ దూది
మార్చి వాయిదా ధరలు

న్యూయార్క్, జనవరి 14: న్యూయార్క్, కాటన్ మార్కెట్ ధరలు నేడు విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభ ధర	34.45
నేటి ముగింపు ధర	34.41

తిరుపతి బడ్జెట్ అమోదం

తిరుపతి, జనవరి 9: పురపాలక సంఘం నేడు శ్రీ వీరాస్వామినాయుడు అధ్యక్షతనసమావేశమై 1956-57 బడ్జెటు సవరణ అంచెనాలను, 1957-58 అంచెనాలను కొద్ది మార్పులతో ఆమోదించారు. మరో కూరగాయల మార్కెట్టు ఏర్పాటు చేయాలని, రు 45 వేలకు మురికికుంట అవతల ఉన్న స్థలం కొనుగోలు చేయాలని తీర్మానించారు. ద్వితీయ ప్రణాళిక క్రింద ఈ పురపాలక సంఘానికి వచ్చే రు 65 వేలనుంచి యీ రెండు ఖర్చులు చేయాలని నిశ్చయించారు.

రోడ్ల మరమ్మతుకు రు 113800, పురపాలక కార్యాలయంపై వరందాకు రు 8 వేలు, ఉన్నత పాఠశాల స్థలానికి రు 27 వేలు ఊడ్పు పనిబారల గృహాల నిర్మాణానికి రు 15 వేలు, బస్సుస్టాండు అభివృద్ధికి రు 12 వేలు, కూరగాయల మార్కెట్ అభివృద్ధికి నిర్మాణానికి రు 40700 కేటాయించారు. బడ్జెటు ఆమోదానికి 10 మంది అనుకూలంగా, 8 మంది ప్రతికూలంగా వోటు చేశారు.

దేవస్థానం ఆదాయం

తిరుపతి, జనవరి 11: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యాన గల దేవాలయాల మీద నవంబరు 1956 ఆదాయం రు 148855.

పాములవాకలో గ్రామ నాయక శిబిరం

యలమంచిలి, జనవరి 9: కోట ఉరట్ల సమాజాభివృద్ధి శాఖ ఆధ్వర్యాన ఇటీవల పాములవాక గ్రామంలో నాలుగు రోజులపాటు గ్రామనాయక శిక్షణ శిబిరం నిర్వహించారు.

జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ జి. సీతారామయ్య శిబిరానికి ప్రారంభోత్సవం జరిపారు. క్రీయుతులు సాగి నూర్యనారాయణ రాజు, కిల్లాడ రామమూర్తి ప్రసంగించారు.

శిక్షణ కాలం నాలుగు రోజులలోనూ, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు శిక్షణలకు వ్యవసాయం, ఆరోగ్యం, సహకారం, గృహపరిశ్రమలు ప్రథమ చికిత్స మొదలైన విషయాలకు సంబంధించిన ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేశారు.

ప్రతి రోజూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శిబిరంలో 88 మంది పురుషులకు, 7 గురు స్త్రీలకు శిక్షణ లభించింది.

అఖిల భారతీయ వీరశైవ మహాసభ

పోలాపూరు, జనవరి 10: ఈ నెలలో ఇక్కడ జరపడానికి తలపెట్టి ఏర్పాటుచేసిన అఖిల భారతీయ వీరశైవ మహాసభ 17 వ వార్షిక సమావేశం ఏప్రిల్ ఆఖరి వారంలో కాని, మే మొదటి వారంలోకాని జరపడానికి ఆహ్వానసంఘం నిశ్చయించినట్లు అధ్యక్షులు ప్రకటించారు.

పార్టు హాండ్-కీ-తో-సహా

హిందీ రు. 8/- తెలుగు రెండవ ముద్రణ 40 కేతీల అభ్యాసములు చేర్చబడినది. రు. 8/-
సిరుగు శివరామయ్య, టీచరు, ఆదోని.

తణుకు దీ॥ మునసబు కోర్టులో
O. P. 42/1956.
పిటీషనరు:-బుద్దరాజు రామచంద్రరాజు.
రెస్పాండెంటు:-రుద్రరాజు సుబ్బయ్యమ్మ.
పటీషనరు తరపు అడ్వకేటు పైజామెంటు.
పిటీషనరు S. C. 410 of 1954 రు డిక్రీ బాకీకు సత్వేషను సర్టిఫికెట్టు యివ్వవలసినదిగా పెట్టిన పిటీషనుపైన ఆక్షేపణలు తెలియపర్చుకొనుటకు ది 21-1-57 తేదీ వెయిదా అయియున్నది.
శ్రీ కలిదిండి సూర్యనారాయణరాజు, అడ్వకేటు, తణుకు.

రాష్ట్ర వార్తలు

కాళహస్తి

కొటూరు జాతీయ విస్తరణ కేంద్ర అధికారుల యాజమాన్యంక్రింద సహకారసంస్థల అధ్యక్షులు కొటూరులో డిసెంబరు 31 వ సమావేశమై బహుళార్థ సాధక సహకారసంఘం నెలకొల్పడానికి నిశ్చయించారు. తిరుపతి డిప్యూటి రిజిస్ట్రారు శ్రీ డి. నారాయణ బహుళార్థ సాధక సహకార సంస్థల ప్రయోజనాలను వివరించారు. పదివేల రూపాయలు మూలధనంగా గ్రామస్థులవద్ద నుంచి సేకరించడానికి తనకృషి చేయాలని సమావేశంలో తీర్మానించినట్లైనది. అంతేకాక తిరుపతి రాష్ట్ర ప్రభుత్వం వద్ద నుంచి మూలధనంగా లభిస్తుంది.

(స్వ. వి.)

కొవ్వూరు

పశ్చిమగోదావరిజిల్లా కొవ్వూరు, పోలవరం తాలూకాల పంచాయతీల అధ్యక్షులు జనవరి 9 వ తేదీనికొవ్వూరు డిప్యూటి పంచాయతీ అధికారి శ్రీ ఎస్. వి. ఎస్. సూర్యనారాయణమూర్తి అధ్యక్షతతను సమావేశమై, జిల్లా స్థానికసంస్థల గ్రంథాలయ నిర్వాహక సంఘానికి శ్రీ ఆల్లి హనుమంతరావును సభ్యులుగా ఎన్నుకున్నారు.

కొవ్వూరు, పోలవరం తాలూకాల పంచాయతీ అధ్యక్షుల సంఘ కార్యనిర్వాహకవర్గానికి ఈక్రింద సూచించిన వారు ఎన్నికైనారు. శ్రీయుతులు కోడూరి కృష్ణారావు-అధ్యక్షులు. ఆలమూరి నారాయణమూర్తి - ఉపాధ్యక్షులు. చిలుకూరి వెంకటసుబ్రహ్మణ్య శాస్త్రి-కార్యదర్శి, కోశాధికారి. నిడుదవోలు రామచంద్రరావు, కొల్లూరి విశ్వేశ్వరరావు, పెండ్యాల వెంకట రామారావు, ఈడ్పుగంటి రామారావు, తాడి జగ్గారావు, టపా అప్పారావు, ఆల్లి హనుమంతరావు సభ్యులు.

(స్వ. వి.)

జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం గ్రామంలో జనవరి 6 వ తేదిని బోర్డు ప్రాథమిక పాఠశాలలో శ్రీ పెద్దాడ రామచంద్రరావు అధ్యక్షతనను జరిగిన సమావేశంలో "సాంఘిక సేవాశాఖ" ఏర్పాటు అయినది. సమావేశంలో దాదాపు 40 మంది యువతీయువకులు విద్యార్థులు పాల్గొన్నారు. అధ్యక్షులు సాంఘిక సేవా కార్యక్రమాల ప్రాధాన్యం వివరించారు. శ్రీ పి. నారాయణరావు, గ్రామసేవక్ శ్రీ చలమయ్య స్థానికపరిస్థితులు వివరించారు.

శ్రీ బి. వి. ఎస్. వి. రంగారావు అధ్యక్షులుగాను, [illegible] కార్యదర్శిగాను [illegible] సేవాదళం" పేరిట ఒకసంఘం స్థాపించడమైనది.

రామేశ్వరం

డాక్టర్ ఎమ్. వి. నరసింహమూర్తి అధ్యక్షతను రామేశ్వరంలో డిసెంబరు 30 వ తేదిని ఆయుర్వేద వైద్యుల సమావేశం జరిగినది. జాతీయ ఆరోగ్య అభివృద్ధికి ఆయుర్వేద ఆరోగ్య సూత్రాలు ప్రచారం చేయవలసిన ఆవశ్యకతగురించి ఆంధ్ర ఆయుర్వేద పరిషత్ పరిశోధన శాఖాధికారి వైద్య విద్వాన్ గొనెళ్ళ వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

ఆయుర్వేద పరిషత్తువారినూచనలు అనుసరించి ఆయుర్వేదబోర్డు నిర్మించమని రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ సమావేశంలో తీర్మానించడమైనది.

గోపినేనిపాలెం

కృష్ణాజిల్లా జగ్గయ్యపేటతాలూకా గోపినేనిపాలెం హిందూప్రాథమిక పాఠశాల విద్యార్థుల తల్లితండ్రుల సంఘసమావేశం శ్రీ కోలాహలం రంగరాజు అధ్యక్షతను జనవరి 8 వ తేదిని జరిగినది. పాఠశాలఅభివృద్ధి కార్యక్రమాలుగురించి సమావేశంలో చర్చలు జరిగినవి.

1955 వ సంవత్సరానికి సంబంధించిన గ్రాంటు ప్రభుత్వం నేటివరకు ఉపాధ్యాయులకు పూర్తిగా ఇవ్వనందుకువిచారం వెలిబుచ్చుతూ, ఆగ్రాంటు వెంటనే ఉపాధ్యాయులకు ఇవ్వాలని, సగటు హాజరుసంఖ్య 25 నుంచి 20 కి తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానించడమైనది.

శ్రీయుతులు ఎస్. బలరామరాజు, ఎస్. సూర్యనారాయణ, కె. బలరామరాజుగార్లు సమావేశంలో ప్రసంగించారు.

భీమవరం

పురపాలక సంఘం యీనెల 8 న శ్రీ పి. రామస్వామిని సన్మానించారు. శ్రీ కె. నాగభూషణం అధ్యక్షతవహించారు. శ్రీ నాగభూషణంస్వాగత పత్రం చదివారు. శ్రీ పెద్దాడ రామస్వామి తమకుజరిగిన సన్మానానికి కృతజ్ఞతి వెల్లడించారు.

* * *

కళాశాల పాతవిద్యార్థిసంఘ వార్షికోత్సవం శ్రీ ఇందు శేఖరశాస్త్రి అధ్యక్షతన జరిగింది. శ్రీ పి. రామస్వామి విద్యార్థుల క్రమశిక్షణ ఆవశ్యకత వివరించారు. శ్రీ రంగనాథాచార్య వందనమర్పించారు.

పామర్రు

ఇక్కడి వయోజన విద్యాలయములో జనవరి 10 తేదిని రాజా శతావధాని, శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరిగారి వర్ధంతి ఉత్సవము జరిగినది. శ్రీ తుర్లపాటి తిరుమలరావు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు కె. గురోత్తుల్లి కోట్టునరావు, కె. కోటీశ్వరరావు ప్రసంగించారు.

నెల్లూరు బస్సుల యజమాని దరఖాస్తు

రాష్ట్ర రవాణాసంస్థ ఉత్తరువు

విజయవాడ, జనవరి 12: బస్సులను నడిపించడానికి తనకొంగల అనుమతులను పునరుద్ధరించవలసిందిగా శ్రీ సి. నారాయణ అనే బస్సు యజమాని పెట్టుకున్న దరఖాస్తును నెల్లూరు ప్రాంతీయ రవాణాసంస్థ తోసివేయగా, దరఖాస్తుదారు పరిష్కారం జరిగే వరకూ ప్రాంతీయ రవాణాసంస్థ ఉత్తరువును నిలిపివేస్తూ ఆంధ్రప్రదేశ్ కేంద్ర రోడ్ రవాణాసంస్థ ఇప్పుడు ఉత్తరువులు ఇచ్చింది.

దరఖాస్తు వివరాలిచ్చి: మోటారుబళ్ళ చట్టం 60 వ నిబంధనను దరఖాస్తుదారు ఉల్లంఘించాడనే కారణాన రెండు బస్సులను నడిపించడానికి అనుమతిని శ్రీ సి. నారాయణకు నెల్లూరు ప్రాంతీయ రవాణాసంస్థ నిరాకరించింది. దానిపై ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా సంస్థ కేంద్రమండలికి ఆయన ఈ దరఖాస్తు పెట్టుకున్నారు. నిబంధనల వివరాలు దరఖాస్తుదారుకు తెలియవని ఋజువు చేసుకునే అవకాశం ఆయనకు ఇవ్వలేదని దరఖాస్తుదారుతరపు న్యాయవాది వాదించారు. అనుమతిని (పర్మిట్) పునరుద్ధరించవలసిందిగా కోరుతూ పెట్టుకున్న దరఖాస్తును తేలికగా తోసివేయటంద్వారా ఇందుకు సంబంధించిన ప్రభుత్వ సూచనలను అధిగమించి రోడ్ రవాణా ప్రాంతీయ సంస్థ వ్యవహరించిందనికూడా వాదించారు.

అనుమతి పునరుద్ధరణకు వచ్చిన దరఖాస్తు తుది పరిష్కారం జరిగే వరకూ నెల్లూరు ప్రాంతీయరోడ్ రవాణా సంస్థ ఇచ్చిన ఉత్తరువులను ఆంధ్రప్రదేశ్ కేంద్ర రోడ్ రవాణా సంస్థ నిలిపివేస్తూ ఇప్పుడు ఉత్తరువులు ఇచ్చింది. అంతే దరఖాస్తుదారుయథాప్రకారం ప్రస్తుతం బస్సులను నడిపించవచ్చునన్నమాట.

దరఖాస్తుదారు తరపున శ్రీ సత్తి సీతారామరెడ్డి వాదించారు.

ప్రసూతి కేంద్రం: కడప ఆదర్శం

కడప, జనవరి 9: గాంధీ నగరం నివాసులు మెన్న శ్రీ వై. వెంచయ్య అధ్యక్షతన సమావేశమై ప్రసూతి శిశు సంరక్షణ కేంద్రం, పార్కు, పఠన మందిరం నిర్మించాలని నిశ్చయించారు. నృత్య నాటక వినోద ప్రదర్శనల ద్వారా నిధి సేకరించాలని తీర్మానించారు. పురజనులు శ్రమదానం వాగ్దానం చేశారు.

నిధి సేకరణకు [illegible] ఏర్పరచారు. శ్రీ [illegible] ఆర్. గోపాలకృష్ణ స్వయం [illegible] ప్రయోజనాలు తెలిపారు.

మశూచివల్ల 18 మంది మృతి

ఒంగోలు, జనవరి 11: ఒంగోలులో ఇంతవరకుమశూచి వచ్చిన 32 మందిలో మంది మరణించారు. ఇక్కడ కొలది 18 రోజులుగా మశూచి వ్యాపిస్తున్నది.

పురపాలకపరిధు ఆరోగ్య శాఖాధికారులు మశూచివ్యాప్తి నిరోధించడానికి తగుచర్యలు జరుపుతున్నారు.

(స్వ. వి.)

సారా నేరాలకు నలుగురి అరెస్టు

ఒంగోలు, జనవరి 11: టంగుటూరు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. శేషగిరిరావు పోలీసు సిబ్బందితో ఈతముక్కల గ్రామంమీద దాడిజరిపి, 4 సారా బట్టీలు, 100 గాలనులు హామ్, ఆరు సీసాలలో కల్లు వశపరచుకున్నారు. ఈ సందర్భంలో పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు.

(స్వ. వి.)

గంజాయినేరం

శృంగవరపుకోట, జనవరి 9: అరకు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ బి. వీరాజు పోలీసు సిబ్బందితో అరకులో దాడి జరిపి పదిమణుగుల గంజాయి పట్టుకొన్నారు. ఈ సందర్భంలో పోలీసులు అయిదుగురిని అరెస్టుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

సారా స్వాధీనం: 30 మంది అరెస్టు

వాగాలమర్రి, జనవరి 11: సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ సుబ్బారాయుడు, శ్రీ జీవదానం, తమ సిబ్బందితో మూడు రాళ్లపల్లెపై దాడిచేసి 80 గ్యాలన్ల సారా స్వాధీనపర్చుకుని 30 మందిని అరెస్టు చేశారు.

బాంక్ ఆఫ్ బరోడా

మద్రాసు, జనవరి 12: ఆడిటోరు లోబడి 1956 సంవత్సరం బ్యాంక్ ఆఫ్ బరోడా గత సంవత్సరం తాలూకు రు 3,35,546-1-9 లలో కలుపుకొని రు 43,25,752-5-6 లు లాభం వచ్చింది. ఈ మొత్తమును ఇల్లా వినియోగించాలని డైరెక్టర్లు నిర్ణయించారు.

1956 జూన్ 30 తో అంతమైన అర్ధ సంవత్సరానికి తాత్కాలిక డివిడెండుక్రింద రు 6 లక్షలు, పన్నులకు రు 15,75,000 లు, సిబ్బందికి బోనసు ఇవ్వటానికి రు 8,75,000 లు.

డిసెంబరు 31 తో అంతమైన అర్ధ సంవత్సరానికి వాటా 1 కి రు 4 చొప్పున డివిడెండు ఇవ్వాలని డైరెక్టర్లు నిర్ణయించారు ఇందుకు రు 8 లక్షలు ఖర్చు అయి మొత్తం డివిడెండు 14% అవుతుంది. వచ్చే సంవత్సరానికి రు 4,75,752-5-6 మిగులుతుంది.

కాళిదాసుని రచనలు

సంస్కృత సాహిత్య సభలో జోహార్లు

గుంటూరు, జనవరి 7: ఆంధ్ర సంస్కృత అధ్యాపక సంస్కృత సాహిత్యసభ నిన్న జరిగింది. శ్రీ పళ్ళి పూర్ణప్రజ్ఞాచార్యులు కాళిదాసుని కావ్య ప్రశంస చేశారు.

వారు ప్రసంగిస్తూ కాళిదాసుని తిరువాతి అంత మహాకవులు ఎవరు లేరని, బ్రహ్మ సరస్వతులు వినా మరెవరూ ఆయన కావ్యాలను వ్యాఖ్యానించలేరని చెప్పారు. ఈ విషయం మల్లినాథ సూరివంటి మహాపండితులే అన్నారని చెప్పారు. కాళిదాసు ఎప్పటివాడు, ఏప్రాంతంవాడు, అన్నవాది ప్రతివాదాలను వివరించారు. ఇటువంటి వాదనలు పూర్తిగా అనవసరమని, ఆయన భారతావనికంతకూ గర్వకారణమని అన్నారు. కులంసంగతి ప్రస్తావిస్తూ శివకేశవులొక్కటే నని విక్రమోర్వశీయంలో ఆయన నిరూపించిన విషయం గుర్తుంచుకోవాలని చెప్పారు. వాల్మీకి, వ్యాసుడు, భాసుడు, మురారిని కాళిదాసు తన గురువులుగా భావించాడని, కవి అయినవాడు భూతభవిష్యత్, వర్తమాన కాలాలను సందర్శించగలిగే ఋషియని చెప్పారు. వాల్మీకిలోని కవితాశక్తిని తీసుకుని కాళిదాసు తన కవితాశిల్పం జోడించాడన్నారు. అలాగే వ్యాసుని వర్ణనారీతులను కొన్నిటిని అనుసరించాడన్నారు. కాళిదాసుని నాటకాలపై భాసుని నాటకాల ప్రభావం కన్పిస్తోందని, భాసుని గురించిన వివరాలు సల్లడించినందుకు గణపతి శాస్త్రిగారిని అభినందించవలసి వున్నదని అన్నారు.

కృష్ణాజిల్లాలో కొత్త పోస్టాఫీసులు

బందరు, జనవరి 10: ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద కృష్ణాజిల్లాలో కొత్తగా నాలుగు పోస్టాఫీసులు నెలకొల్పడమైనది. బందరు సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. సూర్యారావు దివితాలూకాలోని ఘంటసాల పాలెం, వేములపాడు గ్రామాలలోను, గుడివాడ తాలూకా నిమ్మకూరు గ్రామంలోను, కైకలూరు తాలూకా దైవాక గ్రామంలోను ఇటీవల బ్రాంచి పోస్టు ఆఫీసులకు ప్రారంభోత్సవాలు జరిపారు.

(స్వ. వి.)

ఎలమంచిలిలో ఎన్నికల శిక్షణ

[illegible] ఏర్పాటుచేశారు. తాలూకా ఎన్నికల శాఖాధికారి శ్రీ జి. వి. బి. ఆచారి [illegible] శిక్షణ తరగతులు నిర్వహించారు. దాదాపు 200 మంది ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు ఈ తరగతులకు హాజరైనారు.

ఎన్నికలశిక్షణ తరగతులు తిరిగి ఈ నెల ఆఖరివారంలో ఇక్కడ ఏర్పాటు చేస్తారని తెలుస్తున్నది. (స్వ. వి.)

కాళహస్తిలో రెడ్‌క్రాస్ శిబిరం

కాళహస్తి, జనవరి 7: బోర్డు ఉన్నతపాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్ శిబిరానికి మెన్న శ్రీ ఆర్. యం. రెడ్డి ప్రారంభం చేశారు. శ్రీ సి. వెంకటాచలం అధ్యక్షతి వహించారు. శ్రీ పి. గోపాలయ్య స్వాగతమిచ్చారు. శ్రీ జె. వి. కామేశ్వరరావు, శ్రీమతి పుష్పాకరబాయి రెడ్‌క్రాస్ కార్యక్రమాలు తెలిపారు. శ్రీ వెంకటాచలం ప్రసంగిస్తూ వరదలు, కరువు రోజులలో రెడ్ క్రాస్ సేవలను తెలిపారు.

రవాణా నిబంధనలకు సంబంధించిన చలనచిత్రం ప్రదర్శించారు. శ్రీ గోపాలయ్య వందనమర్పించారు.

మహాత్ముని విగ్రహానికి మంటపం నిర్మాణం

చిత్తూరు, జనవరి 11: పురపాలక సంఘం నిన్న శ్రీ సి. వి. శ్రీనివాసన్ అధ్యక్షతన సమావేశమై పురపాలక పార్కులో మహాత్ముని విగ్రహం చుట్టూ మంటపం నిర్మించాలని పార్కులో సిమెంటు బెంచీలు ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. కలెక్టరుతో సంప్రతించి సుబ్రహ్మణ్యస్వామి పార్కుకు దక్షిణాన యస్. జి. వో. భవనం వరకు రోడ్డు వెంటగల ఖాళీ స్థలం స్వాధీనం చేసుకుని పిల్లల పార్కు నిర్మించాలని తీర్మానించారు.

చాగంటిపాడులో పోస్టాఫీసు ప్రారంభం

చాగంటిపాడు, జనవరి 9: విజయవాడతాలూకా చాగంటిపాడు గ్రామంలో బ్రాంచి పోస్టాఫీసుకు ఈ రోజున గుడివాడ సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ప్రారంభోత్సవం జరిపారు. ఈ పోస్టు ఆఫీసు క్రింద చాగంటిపాడు, కళ్ళంవారి పాలెం, ఆళ్ళవారి పాలెం, పిల్లివారి లంక గ్రామాలు ఉన్నవి.

పత్రికా రచయితల సంఘ వార్షికోత్సవం

భీమవరం, జన 10: జిల్లా పత్రికా రచయితల సంఘ తృతీయ వార్షికోత్సవం ఇక్కడ యీ నెల 18 న జరపాలని నిశ్చయించినట్లు కార్యదర్శి శ్రీ బి. వి. రామారావు ప్రకటిస్తున్నారు.

క్రీడారంగం:

రంజీ ట్రోఫీ క్రికెట్ లో ఆంధ్రకు విజయావకాశం

2 వ ఇన్నింగ్స్‌లో 1 వికెట్‌కు 76 పరుగులు

గుంటూరు, జనవరి 14: రంజీ ట్రోఫీ క్రికెట్ టూర్నమెంటు మొదటి రౌండులో ఆంధ్ర, తిరువాన్కూరు-కొచ్చిన్ పోటీలో ఆంధ్ర గెలుపొందే అవకాశం ఉన్నది. ఈరోజు సాయంకాలం ఆట ముగిసేసరికి ఆంధ్ర జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 76 పరుగులు చేశారు. ఇంకా తొమ్మిది వికెట్లు వున్నవి. ఆంధ్ర జట్టు మరి 119 పరుగులు చేస్తే యీ పోటీలో గెలుపొందినట్లు.

తిరువాన్కూరు - కొచ్చిన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆంధ్రకన్న తొమ్మిది పరుగులు ఎక్కువ చేశారు. కాని రెండవ ఇన్నింగ్స్‌లో ఈరోజున 185 పరుగులకు ఆవుటు అయ్యారు.

రెండవ ఇన్నింగ్స్‌లో తిరువాన్కూరు - కొచ్చిన్ ఆటగాళ్ళు ఆరవ 40 నిముషాలలో 40 పరుగులు చేశారు. రవి ఆచన్ 38 పరుగులు చేశాడు. కాని తతిమ్మా ఆటగాళ్ళు సమర్థంగా ఆడలేక పోయారు.

ఆంధ్ర బౌలర్లు: కుమార్ 39 పరుగులకు మూడు వికెట్లు, రామారావు 30 పరుగులకు మూడు వికెట్లు తీసుకుని ఆంధ్రజట్టు అనుకూలమైన స్థితిలో ఉండడానికి కారణమైనారు.

నిన్న ఆంధ్రజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 171 పరుగులకు ఆవుటు అయ్యారు. తిరువాన్కూరు - కొచ్చిన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు చేశారు.

స్కోరు వివరాలు:

తిరువాన్కూరు-కొచ్చిన్

రెండవ ఇన్నింగ్స్:

దేవరాజన్ (కుమార్)	0
ఆనందన్ (రజా అవుటు)	39
బాబూ (నజీరుద్దీన్)	0
బాలన్ పండిట్ (కుమార్)	32
ముఖర్జీ (రాజా)	14
రవి ఆచన్ (రామారావు)	38
కేలప్పన్ (రామారావు)	8
ఆర్. వి. ఆర్. తింపురన్ (వెంకట రమణమూర్తి)	0
ఎస్. ఆరన్ (రామారావు)	40
కె. వి. కె. తంపురన్ (కుమార్)	1
మాధవన్ (నాట్ అవుట్)	4
ఎక్స్‌ట్రా	9
	185

ఆంధ్ర బౌలర్లు కుమార్ 39 పరుగులకు 3 వికెట్లు, నజీరుద్దీన్ 45 పరుగులకు 1, రామారావు 30 పరుగులకు 3, రాజు 38 పరుగులకు 1, వెంకట రమణమూర్తి 29 పరుగులకు 1 తీసుకున్నారు.

ఆంధ్ర రెండవఇన్నింగ్స్: జి. ఎస్. ఎస్. రాజు (బాట్ చేస్తున్నారు)—32
కె. నాయన (ఆనందన్)—39
రామారావు (బాట్ చేస్తున్నారు)— 8
ఎక్స్‌ట్రా— 2
ఒకవికెటుకు 76

ఆనందన్ 19 పరుగులకు 1 వికెట్ తీసుకున్నాడు. ఆరన్, రవిఆచన్, మాధవన్, కె. వి. కె. తంపురన్ కూడా బాల్ చేశారు.

అఖిల భారత హాకీ టూర్నమెంటు

ఫైనల్స్‌కు బెంగుళూరు జట్టు

మదనపల్లి, జనవరి 14: ఇక్కడ జరుగుతున్న అఖిలభారత త్రిలోకేకర్ హాకీ టూర్నమెంటులో బెంగుళూరు మస్లిం హాకీ క్లబ్ 3-0 మద్రాసు యంగ్ మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ ను ఓడించి ఫైనల్స్‌లో ప్రవేశించినది.

అంతకు ముందు జరిగిన పోటీలో బెంగుళూరు ఇండియన్ టెలిఫోన్ ఇన్‌డస్ట్రీస్ (2-0) చిత్తూరు హాకీక్లబ్‌ను ఓడించినది.

అంతకు ముందు జరిగిన పోటీలో బెంగుళూరు ఇండియన్ టెలిఫోన్ ఇన్‌డస్ట్రీస్ (2-0) చిత్తూరు హాకీక్లబ్‌ను ఓడించినది.

పశ్చిమగోదావరి అంతర పాఠశాలల పోటీలు

నరసాపురం, జనవరి 14: పశ్చిమగోదావరిజిల్లా అంతర పాఠశాలల ఆటల పోటీలు, వ్యాయామ క్రీడలు జనవరి 11 తేదీనసమాప్తమైనవి. ఆరోజుసాయంకాలం బహుమతి ప్రదాన సందర్భంలో జరిగిన సభకు శాసన సభ్యుడు శ్రీ అల్లూరి బాబినీడు అధ్యక్షతి వహించారు. జిల్లా ఆటలు, వ్యాయామ క్రీడల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. భాస్కరరామమూర్తి నివేదిక సమర్పించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎమ్. కృష్ణమూర్తి ఆటల ప్రాధాన్యం గురించి ప్రసంగించారు. పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ బాబినీడు బహుమతులు పంచిపెట్టారు.

ఈపోటీలలో జిల్లాలోని 66 ఉన్నత పాఠశాలలకు చెందిన 428 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

భీమవరం యు. ఎల్. పి. ఎస్. ఈన్నతపాఠశాల విద్యార్థి హాకీకర్ణాట్ బాల్ గ్రిప్ పటికం గెలుపొందాడు!

అన్ని పోటీలలోను మొదటి స్థానం సంపాదించిన భీమవరం యు

నాటకాలు సరే, నీళ్లు ఇవ్వండి

రాజమండ్రి పురపాలకుల విజ్ఞప్తి

రాజమండ్రి, జనవరి 10: తాగడానికి నీళ్లు సప్లయి చేయించడం కంటే, వీధులలో దీపాలని ఏర్పాటు చేయడం కంటే, మరికి వీరు అవతలివారే సదుపాయం చేయడం కంటే, నాటక ప్రదర్శనశాల, జంతు ప్రదర్శన శాల, పెట్టె దుకాణాల నిర్మాణం మీద కొవలసిన ఈ నెల 18 వ తేదీన పురపాలక సంఘ సమావేశంలో సభ్యులు మంచిరాజు చంద్రశేఖరం, శ్రీ సుబ్బారావు, జి.ఎస్. బాలాజీ, సెంటపల్లి సింహాద్రి, పుల్లారావు గారలు వాదించారు.

సమావేశాలకు శ్రీ పోతుల వీరభద్ర అధ్యక్షత వహించారు. మొదట ఆ అవసర సమావేశంలో రోడ్డు కంట్రాక్టర్ల పెండర్లను ఆమోదించారు. ఆ తరువాత జరిగిన బడ్జెటు పై సాధారణ సమావేశం చర్చలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

క్రింది పనులు ప్రజలకు అత్యవసరమని కాంగ్రెసు సభ్యులూ, ప్రతిపక్ష సభ్యులూ కూడా విజ్ఞప్తి చేశారు: పట్టణంలోని వీధులన్నింటికీ విద్యుద్దీపాలు (2) పట్టణంలోని మెరక ప్రాంతాలకు కూడా మంచినీరు సప్లయి చేయడానికి వీలుగా ఎత్తయిన రిజర్వాయర్ నిర్మాణం (3) ప్రతిసంవత్సరమూ 10,11 వార్డులు వర్షాకాలంలో మునిగి పోతున్నవి. వాటిని ఆదుకోవడం నుంచి తప్పించడానికి అవసరమైన చర్యలు.

సంఘంగా బడ్జెటులో ఈ పనులన్నీ పెట్టాయి ఉంటే అమలు జరగని పనులకు కేటాయించేడబ్బునుంచి పనులకు కొంత అవసరమైనప్పుడు వెచ్చని అధ్యక్షుడు అన్నారు. ప్రభుత్వం అనుమతితో ప్రభుత్వ ఋణాలను వాటికి వినియోగించవచ్చునని తెలిపారు. కాంగ్రెసు పక్షసభ్యులు కుతులు సప్పా అప్పలస్వామి, పాయల సుబ్బారావుగారలు ఈఅభిప్రాయాన్ని బలపరిచారు.

శ్రీ మంచిరాజు చంద్రశేఖరం వాదించారు:

ఈమాడు ప్రజావసరపన్నులనూ కొలంగా అశ్రద్ధ చేస్తున్నారు. వీరిలో మూడవవంతు జనాభా చాలా బాధపడుతున్నారు; కనుక ఇప్పుడు వీరిలో ఆయాపనులకు పద్దెమిత్తయి యించడం అవసరం. లేకపోతే, పనులకు కావలసిన అంచనాలు వచ్చేటప్పటికి బడ్జెటులో కాశం లేదు అనే సాకుతో మరొక సంవత్సరం వెనకకు నెట్టటం జరుగుతుంది 56-57 సవరించినఅంచనాలు అంచనా బడ్జెటులలో చూపిన యీ క్రింది లక్ష్యాలకన్నా తగ్గించి సుమారు రు 400000 వరకు అవసర కార్యాలకూ కేటాయించవలసిందిగా కోరుతూ శ్రీ తీర్మానం సవరణను ప్రతిపాదించి వివరించారు. తగ్గించ వలసిందిగా సూచించిన వాటిలో నిర్వహణ శాఖ నిర్మాణాలు ఈ యేడూ వచ్చే కలిపి రు 70000 లు, పెరువుల వృద్ధి రు 5000, కాలిబాటలు రు 5000, రహదార్లలో రు 50000, బస్సుస్టాండులు కూడా కట్టగా అదనంగా వుండేది. 30000, జంతు ప్రదర్శనాలయము 5000, పెట్టె దుకాణాల నిర్మాణాలు రు 10,000, నాటక ప్రదర్శనశాల, టవర్‌కు రు 25000, పార్కులకు 3000, గృహ నిర్మాణాలకు కేటాయించినదానిలో యిప్పుడు కడుతూ పనులకు పోగా మిగిలేది రు 00- యీ రెండు బడ్జెటులలో కూడిపెట్టి, విద్యుద్దీపాలకు ఒక మురుగు నివారణకు రు 2 లక్షలు, రక్షణకు రు 1 లక్ష కేటాయించవలసిన పరిస్థితిలో ఉన్నది. శ్రీయుతులు సూర్యారావు, జి. ఎస్. కేదాస్, సెంటపల్లి సింహాద్రి పుల్లారావుగారలు యీతీర్మానాన్ని సమర్థించారు. (తాగడానికి నీళ్లు సప్లయి చేయకంటే, వీధులలో దీపాలు వేయడంకంటే, మరొకరు నివారించడం ఈ నాటకప్రదర్శనశాల జంతుప్రదర్శనశాల, పెట్టె దుకాణాల నిర్మాణం పార్కులూ ముఖ్యంకావని శ్రీ చంద్రశేఖరం తదితర సభ్యులూ వాదించారు.

సంక్షేమప్రాయంగా కేటాయింపులు చేశారు అని అధ్యక్షుడు మళ్ళీ అన్నారు. శ్రీ చంద్రశేఖరం ఇచ్చిన సవరణపై బలపర్చేవారి సంతకం లేదు కనుక తోసివేశామన్నారు. తాను బలపరిచి సంతకం చేస్తానని శ్రీ బాలాజీ చెప్పినా అంగీకరించ అధ్యక్షుడు నిరాకరించలేదు. సవరణ ప్రతిపాదనపై బలపర్చేవారి సంతకము అవసరం లేదు. అధ్యక్షులు సభనడిగి బలపర్చేవారు లేకపోతే తోసివేయాలని శ్రీ చంద్రశేఖరం వాదించారు. సవరణ తోసివేసినట్లుగానే ప్రతిపక్షసభ్యులు 14 మంది లేచి వెళ్ళిపోయారు. అధ్యక్షుని తో 16 మంది కాంగ్రెసు సభ్యులూ బడ్జెటు అంచనాలను ఆమోదించారు. (స్వ. వి.)

తణుకులో చెరుకు పరిశోధన కేంద్రం

భూమి ఇచ్చేందుకు ప్రసాద్ సమ్మతి

హైదరాబాదు, జనవరి 12: తణుకులో చెరుకు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయడానికి 20 ఎకరాల స్థలాన్ని ఇస్తామని శ్రీ హరిశ్చంద్రప్రసాద్ వాగ్దానం చేశారని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి చెప్పారు. అటవి పరిశోధన కేంద్రానికి కూడా తగిన స్థలాన్ని ప్రభుత్వం సేకరించగలదన్నారు.

మారుటేరులో వరి పరిశోధన చాలా బాగున్నదనీ, దక్షిణ భారతమంతటికీ ఆదర్శమైన పరిశోధన అక్కడ జరుగుతున్నదన్నారు.

భీమడోలు చక్కెర ఫ్యాక్టరీ

భీమడోలు ప్రాంతంలో సహకార పద్ధతులలో చక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి సాధ్యమైనంతవరకూ ప్రభుత్వం మద్దతు ఇస్తుందని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు: "సహకార పద్ధతులలో చక్కెర ఫ్యాక్టరీలను రాష్ట్రంలో ఏర్పాటుచేసే కృషి జరుగుతోంది. చక్కెర ఫ్యాక్టరీలకు ఆంధ్రలో చాలా సౌకర్యాలున్నవి. ఆరు వారాల కంటే ఎక్కువకాలం ఉత్తరాదిన చక్కెర ఫ్యాక్టరీలు పని చెయ్యలేవు. ఇక్కడ ఆరునెలలదాకా కూడా పని చేయవచ్చు. భీమడోలు ఫ్యాక్టరీకి మంచి ఉత్సాహం ఉన్నది. దానికి తోడ్పడడానికి ప్రయత్నిస్తాం."

తెనాలి నియోజకవర్గంలో రంగా పర్యటన

చీరాల, జనవరి 6: రాబోయే ఎన్నికలలో తెనాలి నియోజక వర్గంనుంచి లోక్‌సభకు పోటీ చేయడానికి కాంగ్రెసు అభ్యర్థిగా నియమితులు అయిన శ్రీ యన్. జి. రంగా, శాసన సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ యార్లగడ్డ రంగనాయకులు చౌదరి గారలతో కలసి చీరాలకు వచ్చి, స్థానిక ప్రముఖులు అందరిని కలుసుకుని ఎన్నికల్లో తమను బలపరచమని అభ్యర్థించారు. ఈ సందర్భములో శ్రీ ఓటుకూరి రామయ్య శ్రేష్ఠిగారి గృహంలో జరిగిన సమావేశానికి చీరాల, పేరాల గ్రామాలలోని ప్రముఖులు హాజరయినారు.

ఆచార్య రంగా కారంచేడు, పరచూరు గ్రామాలు దర్శించారు. పరచూరులో శాసన సభ్యులు శ్రీ కొల్లా రామయ్య చౌదరి, శ్రీయుతులు నిమ్మరాజు గోపాలకృష్ణ, వై. టి. ఆర్. చౌదరి, కొల్లా చిన వెంకయ్య చౌదరి, కొల్లా వెంకట నారాయణ చౌదరి ప్రభృతులు వారికి స్వాగతం ఇచ్చారు.

శాసనసభ్యులు శ్రీయుతులు గోవాడ పరంధామయ్య, ప్రగడ కోటయ్య, మంతెన వెంకటరాజు, కొల్లా రామయ్య చౌదరి గారలు రంగా గారి తరఫున నియోజక వర్గంలో ప్రచారం చేస్తున్నారు. (స్వ. వి.)

తెనాలిలో కార్యక్రమం

తెనాలి, జనవరి 6: ఆచార్య ఎన్. జి. రంగా కొలదిరోజులక్రిందట ఇక్కడికి వచ్చి, స్థానిక కాంగ్రెసు కార్యాలయంలో కాంగ్రెసు కార్యకర్తలను, పురప్రముఖులను కలుసుకున్నారు. శ్రీ రంగా వెంట శాసన సభ్యులు శ్రీ గోవాడ పరంధామయ్య కూడా ఉన్నారు.

శాసనసభ్యుడు శ్రీ ఆలపాటి వెంకటరామయ్య, శ్రీయుతులు వెనిగళ్ళ సత్యనారాయణరావు, బొజ్జా ఆదినారాయణ, రావిపాటి ఆంజనేయులు, ఎడ్లపాటి వెంకటరావు, పావులూరి బసవపున్నయ్య, ఎలవర్తి శ్రీరాములుచౌదరి ప్రభృతులు శ్రీ రంగాగారితో మాట్లాడారు. ఆచార్య రంగా పట్టణంలోని ప్రముఖ న్యాయవాదులను, వైద్యులను, ఇతరులను కలుసుకుని ఎన్నికల్లో తమను బలపరచమని కోరారు.

తరువాతి ఆచార్య రంగా, దుగ్గిరాల, పేరికలపూడి, పెదపాలెం, పిల్లపాలెం గ్రామాలు దర్శించారు. (స్వ.వి.)

వాణీ మహాలులో నృత్య ప్రదర్శన

మద్రాసు, జనవరి 14: త్యాగరాయ నగరంలోని వాణీమహాలులో శ్రీ శైవ తెమ బృందంతో నృత్య ప్రదర్శన నిచ్చారు. సినిమారంగంలోని ప్రముఖులు పెక్కుమంది వచ్చారు. శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ ప్రభృతులు నృత్యకళ గురించి ఉపన్యసించారు.

శ్రీ యం. యస్. శివ ప్రదర్శించిన దశావతార నృత్యాలు ప్రేక్షకుల మన్ననలను అందుకున్నవి. పూజా నృత్యం, నవరాగమాలి కౌవర్ణం, శివ పార్వతీ నృత్యం, మొదలయినవాటిని పన్నెండేండ్లలోపు బాలికలు అత్యంత మనోహరంగా ప్రదర్శించి ప్రేక్షకులను రంజింపజేశారు. ఆర్కెస్ట్రా చక్కగా కూర్చారు, కాని, పురుషులకు బదులు స్త్రీలే వేణువాద్యగాయకులుగా వుంటే సంగీతం చాలా రక్తిగట్టేది.

హంగరీలో ఇటీవల ప్రశాంత పరిస్థితులు ఏర్పడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. బుడాపెస్టులో ఒక దుకాణానికి కొవలసిన సరుకులను గాడిద బండిలో చేరవేస్తున్నప్పుడు—

ఆంధ్రప్రదేశ్ గని యజమానుల సంఘం: ఎడమనుంచి శ్రీయుతులు టి. జనార్దనరావు, యం. నాగభూషణం, కె. రామయ్య, యస్. ఆర్. మోడీ (అధిపతి), డి. ఇ. వెంకటేశ్వర్లు, యస్. రామకృష్ణ, యస్. వి. నాయుడు (అధ్యక్షుడు), పి. హెచ్. రామకోటయ్య (ఉపాధ్యక్షుడు), బి. జె. యస్. సింగ్ (ఉపాధ్యక్షుడు), పి. జనార్దనరావు (సంయుక్త కార్యదర్శి), మంగరాజు, ఎ. శేషగిరిరావు, వి. కేశవరావు (కార్యదర్శి).

డిసెంబరు 5-1-57 ఏలూరులో శ్రీ పి. తిమ్మారెడ్డి బాలానందం పెద్దలతో- ఇందులో శ్రీ కమ్ముల సుబ్బయ్య, శ్రీ కొత్తమాసు కృష్ణారావు, శ్రీ మూల్పూరి చుక్కమ్మ, శ్రీమతి మోతే వేదకుమారి, శ్రీ కె. కేశవరావు ఉన్నారు.

వాద్య, గాత్ర సంగీతాలలో నిపుణులైన శ్రీ చీరాల బాలకృష్ణమూర్తికి, విజయవాడలో సన్మానం. శ్రీ అనుమాలశెట్టి శ్రీరాములు, సభకు అధ్యక్షత వహించిన శ్రీ చుండూరు వెంకటరెడ్డి, సత్కరిస్తున్నారు.



మద్రాసు రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకోసం చేయదగు ఏర్పాట్లపై ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, వివిధపక్షాల నాయకులతో గతవారం చర్చలు జరిపారు.

రేడియో మంచి సాధనం

మద్రాసు, జనవరి 18: అనేక భాషలు, ఆచారాలు వున్న మన దేశంలో జాతీయభావము కలుగజేయుటకు రేడియో మంచిసాధనము. కనుక దేశకరణగా రేడియోలు సామాన్యజనమునకు లభ్యమయ్యేటట్లు చేయాలని మద్రాసు గవర్నరు శ్రీ ఎ. జె. జాన్ ఇజ్వాళ ఉదయం మైలాపూరులో శ్రీనివాస శాస్త్రి హాలువద్ద రేడియో వారమును ప్రారంభిస్తూ చెప్పారు. గవర్నరు, శ్రీమతి జాన్ రాగానే స్టేషను డైరెక్టరు స్వాగతమిచ్చారు.

"రేడియో వల్ల కళాకారులకు, జనానికి చాలా లాభాలు వున్నాయి. కళ చేతిలో వుండి సభాపీఠికి వున్నవారికి వారి నైపుణ్యమును ప్రదర్శించుటకు రేడియో తోడ్పడుతుంది. వివిధప్రాంత కార్యక్రమములను వినుట ద్వారా జనంలో జాతీయభావము ఏర్పడుటకు వీలువుంది. రేడియోవారు పనులు కార్యక్రమములనే గాక స్త్రీలకు, పిల్లలకు, కార్మికులకు ప్రత్యేక కార్యక్రమములు ఏర్పాటు చేస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా గ్రామస్థులకు కార్యక్రమాలు ఏర్పాటు చేయుటద్వారా చాల ప్రశంసనీయమైన సేవచేస్తున్నారని గవర్నరు అన్నారు.

గవర్నరు రేడియో వారోత్సవములను ప్రారంభించిన తరువాత శ్రీ యం. యం. దండపాణి జ్ఞానం పాట కచ్చేరి జరిగింది.

మదరాసు వార్తలు

మద్రాసు, జనవరి 15: తెమిళమును ప్రభుత్వ భాషగా అమలు జరిపేందుకు సమగ్రమైన పథకమును తయారు చేయడానికి మద్రాసు ప్రభుత్వం రివిన్యూ బోర్డు సభ్యుని అధ్యక్షతన కిందనలుగురు సభ్యులతో ఒక సంఘమును నియమించింది.

సంఘ సభ్యులు: శ్రీ ఎస్. వెంకటేశ్వరన్, రివిన్యూబోర్డు సభ్యుడు (అధ్యక్షుడు), విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ఎ. గోపాలస్వామి, రివిన్యూ కార్యదర్శి శ్రీ శంకరవడివేలు, న్యాయశాఖ డైరెక్టరు శ్రీ యం. అనంతనారాయణన్.

* * *

శ్రీ సి. రాజగోపాలాచారి నిన్న త్యాగరాయ నగరంలో సంక్రాంతి ఉత్సవములలో మాట్లాడుతూ అధికారములో వున్న పక్షమునకు సరియైన ప్రతిపక్షం వుండాలని పునరుద్ఘాటించారు. ఒకే లక్ష్యము, ఒకే కార్యక్రమము గల పక్షములన్నీ, కాంగ్రెసులో లీనమన్నా అవాలి లేదా కలిసి వ్యతిరేక పక్షముగా అయినా వ్యవహరించాలని అన్నారు.

* * *

సంగీత పాఠశాలలకు ప్రభుత్వం సహాయం చేయడం అవసరం అని ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారు సోమవారం ఉదయం భారత లలితకళా సంఘం వారి సంగీత పాఠశాల భవనమునకు శంకుస్థాపన చేస్తూ అన్నారు. క్రమ శిక్షణకు తోడ్పడు తివి గనుక భజనలను ప్రోత్సహించాలని సూచించారు.

నిర్మాణ కార్యకర్తల కార్యవర్గం

ఏలూరు, జనవరి 13: ఆంధ్రప్రదేశ్ నిర్మాణ కార్యకర్తల మహాసభ చేసిన తీర్మానం పురస్కరించుకొని శ్రీ మోతే నారాయణరావు ఈ క్రింది కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.

అధ్యక్షులు: శ్రీ మోతే నారాయణరావు, ఉపాధ్యక్షులు: శ్రీ సాధు సుబ్రహ్మణ్యం, శ్రీ పల్లెర్ల హనుమంతరావు, శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డి, కార్యదర్శి: శ్రీ వి. వీరబ్రహ్మం, సహాయ కార్యదర్శులు: బి. శ్రీనివాసరావు, ఎర్నేని దమయంతి, గారలు సభ్యులు: నేతి వెంకటపతి, ఉమ్మెత్తల కోటేశ్వరరావు, బి. మాణిక్యరావు, బి. కె. రామారావు, అయ్యంకి వెంకటరమణయ్య, కోదండ రామిరెడ్డి, కె. వైద్యనాథన్, సురభి శేషశర్మ, గారలు.

ప్రత్యేకాహ్వానితులుగా శ్రీ బి. యస్. రావు, రామకృష్ణధూత్, గోపరాజు రామచంద్రరావు, ప్రభాకర్, గారలను సమావేశాలకు పిలవాలని నిర్ణయించారు.

పుత్తూరులో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు

తిరుపతి, జనవరి 11: పుత్తూరులో యీనెల 9 తేదీన సెకండ్ క్లాస్ జ్యూడిషియల్ మేజిస్ట్రేటు కోర్టును శ్రీ పి. రామానరావు నాయుడు ప్రారంభం చేశారు. శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు అధ్యక్షతవహించారు. పట్టణ సంక్షేమ సంఘం యీ కోర్టు స్థాపనకు జరిగిన కృషిని వివరిస్తూ, ఒక నివేదిక సమర్పించారు. త్వరలో జిల్లా మునసబుకోర్టు కూడా ఏర్పాటుచేయాలని కోరారు.

చిత్తూరు విద్యుచ్ఛక్తి సప్లయి సంస్థ

ప్రభుత్వం తీసుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 12: చిత్తూరు విద్యుచ్ఛక్తి సప్లయి సంస్థను త్వరగా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవలసిన అవసరం వివరించుతూ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావుకు చిత్తూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ వి. రఘునాథరెడ్డి ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

విజ్ఞప్తిలో ఇట్లా ఉన్నది: "చిత్తూరు జిల్లాలో డీజెల్ నూనెతో నడిచే యంత్రాలు వెయ్యి ఉన్నవి. యంత్రాలకు చిత్తూరులోని విద్యుచ్ఛక్తి సప్లయి సంస్థ విద్యుచ్ఛక్తి సప్లయి చెయ్యాలంటే రు 500 నుంచి వెయ్యిదాకా ముడుపులు చెల్లించవలసివస్తున్నది. కనుక ఆ సంస్థను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నిర్వహిస్తే రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది."

అనంతపురం జిల్లాలో ఎన్నికల సంరంభం

అనంతపురం, జనవరి 10: ఈ జిల్లా నుంచి లోక్ సభకు ఇద్దరు సభ్యులు ఎన్నిక కావలసివున్నది. ఈ 2 స్థానాలకూ అభ్యర్థులుగా శ్రీయుతులు పైడి లక్ష్మయ్య, కె. వి. రామకృష్ణారెడ్డి గారలను కాంగ్రెసు పక్షం నిర్ణయించింది. శ్రీ లక్ష్మయ్య ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. గుత్తిలో సభ చేసి తనను గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. శ్రీ ఎస్. సేతూరావు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ కె. వి. రామారెడ్డి సభను ప్రారంభించారు.

ఇదే నియోజకవర్గం నుంచి కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి పోటీ చేస్తారని తెలిసింది. ఆయన కూడా సభలు జరుపుతున్నారు.

పోతే రెండవ నియోజకవర్గంనుంచి ఇప్పటి పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. ఎస్. రాఘవాచార్యులు కూడా పోటీ చేస్తారట: ప్రజల అభిప్రాయం తెలుసుకోడానికి వారం రోజులు ఆయన హిందూపురం, పెనుకొండ, కదిరి, ధర్మవరం తాలూకాలలో పర్యటించారు. శ్రీ కె. వి. రామకృష్ణారెడ్డి కూడా గ్రామాలలో పర్యటించి స్థానికుల అభిమానాన్ని సంపాదించడానికి ప్రయత్నిస్తున్నారు.

శాంతియుత పరిష్కారం; అమెరికా అభిప్రాయం

వాషింగ్టన్, జనవరి 12: యెమెన్ బ్రిటన్‌ల మధ్య తగవు శాంతియుతంగా పరిష్కరించుకోగలరని ఆశిస్తున్నట్లు, అమెరికా విదేశాంగ శాఖాధికారి ప్రకటించారు.

సహాయం కావాలని యెమెన్ చేసిన విజ్ఞప్తి అమెరికా విదేశాంగశాఖకు అందలేదని చెప్పారు.

పతిత స్త్రీ జనోద్ధరణ గృహ ప్రారంభోత్సవం

గౌహాటి, జన 12: దేశం అంతటా ప్రభుత్వ సమాజ సంక్షేమసంస్థ స్థాపించదలిచిన 430 పతిత స్త్రీ జనోద్ధరణ గృహాలలో మొట్ట మొదట దానికి ఇక్కడ శ్రీ దుర్గాబాయి దేశముఖ్ ప్రారంభోత్సవం జరిపారు.

వరంగల్లులో చౌకబియ్యం దుకాణాలు

వరంగల్లు, జనవరి 10: ఇక్కడి ఆజంజాహీమిల్లుల కార్మికులు సమావేశాలు జరిపి, నగరంలో బియ్యంధరలు విశేషంగా పెరిగివుండుట చౌకబియ్యం దుకాణాలు చాలకల్పమని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానించారు.

గుంటూరులో బియ్యం మిల్లులు మూసివేయడంవల్ల ఏర్పడిన పరిస్థితి పరిశీలించిన మీదట, ఆ మిల్లులు తెరపించడానికి కృషిచేయవలసినదని, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారం చేసుకుని మిల్లుల యజమానులు ప్రతిఫలం ఇవ్వకుండా కార్మికులను తొలగించడానికి అవకాశంఉన్న కారణం చేత తత్సంబంధమైన చట్టాలు సవరణ చేయడానికి పార్లమెంటు పూనుకోవాలని కూడా మూచిస్తూ కార్మికుల సమావేశాలలో తీర్మానాలు చేయడమైనది. (స్వ. వి.)

గుంటూరులో ఫిలిప్పీన్స్ సహకార శాఖాధికారులు

గుంటూరు, జనవరి 9: ఫిలిప్పీన్సు సహకార శాఖాధికారులు, శ్రీ వినిడ్రో, శ్రీమతి డయొనీషియా నిన్న ఉదయం ఇక్కడి శిల్ప పారిశ్రామిక సహకార కర్మాగారం దర్శించారు. భారతదేశంలో సహకార సంబంధమైన కృషి పరిశీలించడానికి పర్యటిస్తున్నారు. కర్మాగారంలో జరుగుతున్న కృషిని వారు ప్రశంసించారు.

శిల్ప పారిశ్రామిక సహకారసంఘ సర్వసభ్యసమావేశం జనవరి 6 వ తేదిని జరిగినది. డైరెక్టర్లబోర్డుకు శ్రీ అంగలకుదిటి వీర బసవాచార్యులు అధ్యక్షులుగానూ, శ్రీ గుండిమెడ విశ్వనాథశాస్త్రి కార్యదర్శిగానూ, శ్రీ అత్తలూరి బసవాచారి కోశాధికారిగానూ, మరి నలుగురు సభ్యులుగానూ ఎన్నికైనారు. స్వ. వి.

ఆంధ్రపత్రిక

హేవిళంబిసంవత్సరాదిసంచిక

★

మామూలు ప్రకారం, ఆంధ్ర పత్రిక హేవిళంబి సంవత్సరాది సంచిక, ఉగాది పండుగ నాటికే (1957 ఏప్రియల్ 1 తేదీ) వెలువడుతుంది. రచయితలు, కళాకారులూ, తమ రచనలను, చిత్రములనూ, ఫిబ్రవరి 5 వ తేదీలోగా మా కార్యాలయానికి అందజేయ గలరని ఆశించుచున్నాము.

ఇట్లు,
సంపాదకుడు.

* రచనలపై "ఉగాది సంచికకు ప్రత్యేకం" అని వ్రాయవలయును.



దక్షిణ యిండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్సు: మహమ్మద్ ఇబ్రాహీం అండ్ కో; (ప్రైవేట్) లిమిటెడ్. మద్రాసు, హైదరాబాద్, బెంగుళూరు



"కలదు పట్టణం చదినేడు-
లేదాయెనాడది - దానిస్థలము తప్ప" ఓవిడ్

మద్రాసు

18-వ శతాబ్దపు మద్రాసు పేరి దృశ్యము

క్రీ.శ. 1640. భారతదేశపు తూర్పు తీరమున నావికాయానము చేయుచూ ఫ్రాన్సిస్ డే అక్కడక్కడ చిన్న చిన్న పాకలు గల ఒక చిన్న గ్రామమును చేరెను. కొద్దికాలమునకే అచ్చట జనులు కొబ్బరి-తాటిఆకుల కప్పులుగల మట్టి కొంపలనులేపదినిరి. శతాబ్దాలు గడచిన కొలదీ ఇచ్చటనే మంచి రహదారులతో, రాజ భవనములతో, వ్యాపారస్థలమైన రేవుతో అనేక అభివృద్ధి పొందుచున్న పరిశ్రమలతో కూడిన ఒక నూతన పట్టణము ఉద్భవించినది. ఈ మహా పట్టణ నిర్మాణంలో వేలాది టన్నుల ఉక్కు ఉపయోగ పడింది.



INDIAN IISCO STEEL

ప్రగతికి ఉక్కు

ది ఇండియన్ ఐరన్ & స్టీల్ కంపెనీ లిమిటెడ్, 12, మిషన్ లా, కలకత్తా

IIC-49 TG

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ పుష్య శు॥ పూర్ణిమ 1957 సం॥ జనవరి 16 బుధవారం
బు॥ పూర్ణిమ 11-50 పున 12-56 వర్జ్యం 19-56 ల 21-20 కు.
బు॥ ప్రథమ జనవరి 17 గురువారం సం॥ ప్రథమ 8-8 ద్వితీయ రా 4-16 పుష్య 9-54 వర్జ్యం 21-4 ల 22-28 కు.

ఆంధ్రపత్రిక

ఒకరికే యేని యొకరించిన
వరవర యప్రియము తన మనంబున కగు దా
వారులకు పనిసేయకునికి
పరాయణము పరమదర్మ పథములెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖి సం॥ పుష్య శు॥ పూర్ణిమ
బుధవారం

శాస్త్రజ్ఞుల బాధ్యత

శాస్త్రవేత్తలు కేవలం పరిశోధనాలయాల్లో, బాహ్య ప్రపంచంతో, ప్రజలతో సంబంధం లేకుండా పరిశోధనలను సాగిస్తూపోవడం చాలదని, శాస్త్రవిజ్ఞానం ప్రపంచ వినాశనానికిగాక, మానవాభ్యుదయానికి వినియోగపడేట్లు వారు చూడాలని ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ భారత శాస్త్రజ్ఞుల వార్షిక సభకు ప్రారంభోత్సవం చేస్తూ ఉద్బోధించారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో జరిగిన శాస్త్రపరిశోధనల ఫలితంగా నేడు అణ్వస్త్రాలు తయారవుతున్నవి. అణుశక్తి మారణాస్త్రాలను తయారుచేయడానికే గాక ప్రజల అభివృద్ధిని సాధించడానికికూడా వినియోగపడగలదని శాస్త్రవేత్తలు నిరూపించారు. ప్రస్తుతం ప్రపంచ రాజ్యాలు అణుశక్తిని అటు మారణాస్త్రాలను తయారుచేయడానికి, ఇటు విద్యుచ్ఛక్తి మొదలైనవాటిని తయారు చేయడానికి కూడా వినియోగిస్తున్నవి. అణుశక్తి వినియోగంపై శాస్త్రవేత్తలకుగాక రాజకీయవేత్తలకే సర్వాధికారాలు ఏర్పడివున్నవి. అణ్వస్త్రాలను నిషేధించాలని, అణ్వస్త్రాల పరీక్షలను ఆపు చేయాలని ప్రపంచ శాస్త్రజ్ఞులు చేసిన విజ్ఞప్తులను రాజకీయ వేత్తలు లక్ష్యం చేయడం లేదు. కనుక శాస్త్రవిజ్ఞానాన్ని మంచికిగాని చెడుకుగాని వినియోగించే అధికారం శాస్త్రజ్ఞులకు గాక, రాజకీయ వేత్తలకు మాత్రమే వున్నంతకాలం భవిష్యత్తు గాంత నిరుత్సాహకరంగానే వుంటుంది.

శాంతి, సహనము, కారుణ్యములతో విలసిల్లే ప్రపంచాన్ని నిర్మించడానికి ప్రపంచ శాస్త్రజ్ఞులందరూ సహాయపడాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ విజ్ఞప్తిచేశారు. ప్రపంచ శాస్త్రజ్ఞులు, వారు ఏ దేశానికిచెందిన వారయినా, ప్రపంచ శాంతికి, లోకకళ్యాణానికి కృషి చేయడానికి, వారి శాస్త్ర విజ్ఞానాన్ని వినియోగించడానికి సిద్ధంగానే వున్నారు. సైనికదళాలు దేశ రక్షణకు, దురాక్రమణను సాగించడానికి ఉపయోగపడినట్లే శాస్త్ర విజ్ఞానం కూడా ప్రజల అభివృద్ధికి, ప్రపంచ నిర్మాణానికు ఉపయోగపడుతుంది. శాస్త్రవిజ్ఞానం సక్రమంగా, సత్కార్యాలకు వినియోగపడేటట్లు చూడవలసిన బాధ్యత, ఆ బాధ్యతా నిర్వహణకు కావలసిన అధికారం ప్రజలకే వున్నది. శాస్త్రజ్ఞులు వారి పరిశోధనల ప్రయోజనాలను, ప్రమాదాలను ప్రజలకు వివరింపగలరు. ఆ విధంగా శాస్త్రజ్ఞులు ప్రజలతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకోగలరు.

పారిశ్రామికంగా, వెనుకబడివున్న దేశాల్లో శాస్త్రజ్ఞులు నిర్వహింప వలసిన బాధ్యతలు గురుతరమైనవి. పాశ్చాత్య దేశాలు కొన్ని శతాబ్దాల్లో సాధించిన అభివృద్ధిని భారత దేశంలాంటి దేశాలు ఒకటి రెండు దశాబ్దాల్లో సాధింపవలసి వుంటుంది. శాస్త్రజ్ఞుల సంపూర్ణ సహాయ సహకారాలు లేనిదే యీ అభివృద్ధి సిద్ధించదు. ఆధునిక, ప్రాచీన విజ్ఞానాలను రెంటినీ సమన్వయపరచి సత్వరంగా అభివృద్ధిని సాధించడాని కీమహాసభ కార్యక్రమాన్ని రూపొందించాలి.

ఆంధ్రేతరులకోసం రాత్రి పాఠశాలలు

హైదరాబాదు విద్యామహాసభ నిర్ణయం

హైదరాబాదు, జనవరి 18: ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రేతరులకు రాత్రి పాఠశాలద్వారా తెలుగును బోధించే సౌకర్యాలు చేయాలని నిన్నను హైదరాబాదు విద్యామహాసభ తీర్మానించింది. రాష్ట్రీయంలో సాంకేతిక విద్యాబోధన సౌకర్యాలు వృద్ధిచేయాలని, పాఠశాలల్లో పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనసౌకర్యాలు చేయాలనీ ఉస్మానియా విశ్వకళా పరిషత్తులో మానవ శాస్త్రశాఖను ఏర్పాటు చేయాలని కోరారు.

చిన్న పిల్లలకు విద్యారంభదశలో మాతృభాషలో విద్యాబోధనకు పాఠశాలలో సౌకర్యాలు కలుగచేయాలని కూడ కోరారు.

సాంకేతిక కళాశాలలు, వృత్తికళాశాలలో ప్రవేశం లభించటం కష్టంగా వున్నందున ఎక్కువమందిని చేర్చుకోనటకు ఏర్పాటు చేయాలని ఉస్మానియా విశ్వకళా పరిషత్తును కోరుటకు నిశ్చయించారు.

పాఠ్య పుస్తకాలు, ఇతర విద్యావిషయక పరికరాల ధరలను తగ్గించుటకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము, విశ్వకళాపరిషత్తులను కోరుతూ మరొక తీర్మానం చేశారు. సభకు రహదార్ల మంత్రి శ్రీ మందుల నరసింగరావు అధ్యక్షత వహించారు.

పంటల ఎగుమతి

సహకారసంఘాల ద్వారా జరపాలని మంత్రి సలహా

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 18: పొగాకు వ్యాపారం మాత్రమేగాక ధాన్యం బియ్యం, ఉల్లిపాయలవంటి వాటి ఎగుమతి కూడా ఉత్పత్తిదారుల సహకార సంఘాల ద్వారా జరిపించి, పోత్సహించే ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తోందని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చెప్పారు. ఇంకా ఇట్లా వివరించారు: "గుంటూరు జిల్లాలో పొగాకు రైతుల సౌకర్యానికి బొగ్గును కొనేందుకు కొన్ని సహకార సంఘాలు ఇదివరకే ఉన్నవి. ఆ సంఘాలే పొగాకును ఎగుమతి చేసే సౌకర్యం కూడా ఏర్పాటు చేయవలసిందిగా రైతులు అడిగారు".

"పంటలను అసహకార సంఘాల ద్వారా ఎగుమతి చేసే పద్ధతికి ఆ జిల్లాలోని రైతులు అంగీకరించారు. వ్యవసాయ పరికరాలకు గరిపోయే ఉక్కూ ఇనుమూ, విత్తనాలూ, సహకార సంఘాల ద్వారా సరఫరా చేసే ఏర్పాటు చేశారు. రైతులు తాము తీసుకునే వాటికి ముందుగా డబ్బు ఇవ్వకుండా, పరుకు అమ్మిన తరువాతనే డబ్బు జమకట్టే ఏర్పాటు చేయిస్తాం."

"మూడు నెలల వరకూ వడ్డీ లేకుండా ఎరువులను కేంద్ర ప్రభుత్వం సప్లయి చేసే పద్ధతికి బదులు ఆరు నెలల వరకూ వడ్డీ లేకుండా ఇప్పించే పద్ధతిని అమలు చేయుంచ వలసిందిగా కోరాము. అన్ని రకాల ఎరువులూ సహకార సంఘాల ద్వారా సరఫరా కాగలవు."

రాజధానిలో కవిపండితగోష్ఠి

హైదరాబాదు, జన 18: ఆంధ్ర రంగికళాశాల మంత్రి శ్రీ గోపాలరెడ్డి నిన్న సాయంత్రం 'విజయ విహార్' లో కవిపండితగోష్ఠి జరిపారు. గోష్ఠిలో శ్రీయుతులు ఖండవల్లి లక్ష్మీరంజనము, దివాకర్ల వేంకటావధాని, కురుగంటి సీతారామయ్య, సి. నారాయణరెడ్డి, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, వెంకటాచార్యులు, నాయని కృష్ణకుమారి, యశోద, శ్రీమతి రామిరెడ్డి, శ్రీ కపిల కాశీపతి పాల్గొన్నారు.

శ్రీ సి. నారాయణరెడ్డి, శ్రీ పోయి భీమన్న తమ రచనలు కొన్ని చదివి వినిపించారు.

శ్రీ గోపాలరెడ్డి 'ఉర్వశి' కాళిదాసు కాలమున అని రవీంద్రుని రచనలకు తమ అనువాదాలను చదివి వినిపించారు.

గ్రామాల్లోని డబ్బును వినియోగంలోకి తేవాలి

భీమా వ్యాపారస్థులకు శ్రీ కళా వెంకటరావు సలహా

హైదరాబాదు, జనవరి 12: జీవిత భీమా వ్యాపారాన్ని గ్రామాలలో ఇంకా బాగా వ్యాపింపచేసే విషయమై శ్రద్ధ వహించవలసిందిగా భీమావ్యాపార నిర్వాహకులకు ఆర్థికమంత్రి శ్రీ కళా వెంకటరావు సలహా చెప్పారు. డబ్బు కలవారు ఈనాడు పట్టణాలలో అంతగా లేరని కూడా శ్రీ వెంకటరావు అన్నారు.

హైదరాబాదు భీమా వ్యాపారసంస్థ ఏర్పాటు చేసిన ఉపన్యాసాలను ప్రారంభిస్తూ ఆర్థిక మంత్రి ఈ సలహా చెప్పారు. సభకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ యస్. భగవంతం అధ్యక్షత వహించారు.

ఆర్థికమంత్రి ఇట్లా అన్నారు: "జీవితంలో భీమా వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతున్న మాట నిజమే, అయితే భీమాపట్టాలు మురిగిపోవడం కూడా ఎక్కువగానే ఉన్నది. డబ్బు నిలవచేసే మార్గాలలో ఒకటి కనుక భీమావ్యాపారం అవసరాలను ప్రజలకు ఇంకా బాగా విశదం చెయ్యాలి."

మితవ్యయం అవసరం

"మన దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందవలసి ఉన్నది. ఆర్థికవ్యవస్థ విస్తృతం కావలసి ఉన్నది. ఇటువంటి దేశంలో తరుగు భర్తీ ద్రవ్య విధానాన్ని అమలుచేస్తున్నారు. కనుక ప్రజలు డబ్బు నిలవచేసే అలవాటును ఇంకా ఎక్కువచేసి మితవ్యయ పద్ధతిని నేర్పడం అత్యవసరం. లేకపోతే అదుపులో పెట్టడానికి వీలు లేనంతగా ద్రవ్యోల్బణం పెరిగిపోయే ప్రమాదం ఉన్నది. కనుక క్రమపద్ధతిలో డబ్బునిలవచేసే పద్ధతిని ప్రోత్సహించడం అవసరం. శేషమంతటా శాఖలున్న భీమాసంస్థలలో డబ్బునిలవచేయడంతప్ప పద్ధతులలో ఒకటి, పట్టణాలలో ఉండేవారి సంపాదన పాటికే బొటా బొటిగా సరిపోయి సరిపోకుండా ఉంటున్నది. అందువల్ల భీమా వ్యాపారం ఇంకా అభివృద్ధి చెందాలంటే గ్రామాలలోకి దీన్ని ఇంకా ఎక్కువ వ్యాపింపచేయడం అవసరం. భీమా వ్యాపారం వలన ప్రయోజనాలను గ్రామాలలోనివారికి చక్కగా చెబితే దీని అవసరాన్ని వారికి నచ్చచెప్పటం అంత కష్టమేమీ కాదు. కనుక గ్రామాలలోనివారిని కలుసుకొని దక్కగా వారితో మాట్లాడగల స్తోమతున్నవారు భీమా వ్యాపారానికి అవసరం. అటువంటివారిని ఈఉపన్యాసాల ద్వారానూ, తదితర పద్ధతులలోనూ తయారు చేసేందుకు ఈ సంస్థ కృషి చేయటం ప్రశంసనీయం."

ఉద్యోగావకాశాలు

"1956 లో జరిగిన ఘన కార్యాలలో జీవిత భీమా వ్యాపారాన్ని ప్రభుత్వపరం చేయడం ఒకటి. ఇందోధిక ఉద్యోగావకాశాలను చూపించడం రెండవ పంచవర్ష ప్రణాళిక ఉద్దేశం. జీవిత భీమా వ్యాపారం జాతీయమైంది గనుక, వ్యాపారాన్ని యింకా విస్తృతం చేసే సందర్భంలో చాలా మంది యువకులకుఇందులో ఉద్యోగావకాశాలులభిస్తవి."

"ప్రణాళిక ఉద్దేశం నెరవేరడానికి తోడ్పడుతుంది కనుక అవసరమైన విషయాలన్నీ బాగా తెలియచెప్పి భీమా వ్యాపార శిక్షణ యువకులకు ఇచ్చే ఈకృషిచాలా ప్రశంసనీయం. ఆర్థిక మంత్రిగా మీసంస్థకు చేయగలిగిన సహాయమంతా చేస్తాము."

ప్రశంసనీయమైన లక్ష్యం

దేశంలో రోజు రోజుకూ పెరిగిపోతున్న యువకులకు ఉద్యోగావకాశాలను చూపించే సమస్యతీవ్రతను ఎదుర్కొంటున్నదంటూ డా॥ భగవంతం ఇట్లా చెప్పారు: "భీమా వ్యాపారవ్యవహారాలన్నీ బాగా తెలిసిన కార్యకర్తలను తగినంత మందిని తయారు చెయ్యాలని భీమా వాణిజ్యసంస్థ సంకల్పించటం చాలా సంతోషం. శాస్త్రీయంగా ఈవ్యాపారానికి సంబంధించిన విషయాలన్నీ యువకులకు చెప్పడానికి యీ సంస్థ చేస్తున్న కృషి వాకు చాలా ఆసక్తి కలిగించింది."

"తర్కబద్ధమైన, శాస్త్రవిషయ పరిశోధనాస్పదమైన అంశంగా భీమా వాణిజ్యాన్ని రూపొందించాలన్న కోరిక భారతదేశంతోసహా అభివృద్ధి చెందిన దేశాలన్నింటిలోనూ కొంతవరకు కనిపిస్తున్నది. ఒక్క భీమా వ్యాపార వ్యవహారాల వరకే కాదు వైద్యం, న్యాయశాస్త్రం వంటి వాటి సందర్భాలలో కూడా వాటి వాటికి సంబంధించిన అంశాలను విశ్వవిద్యాలయాలలో ఎంతవరకూ చెప్పారని పరిశీలించడం మామూలయింది. అయితే మరొక రెంపనేమో ప్రపంచజ్ఞానం తక్కువ, అనవసరజ్ఞాన మెక్కువ అని విశ్వవిద్యాలయాలలో తయారయిన వారిని విమర్శిస్తున్నారు. 'ఆయావృత్తులలోని విశేషాలన్నింటినీ మేముబోధించామని' ఈ విమర్శలకు నేనుసమాధానం చెప్పగలను. కాని, అతిలేలికగా చెప్పే సమాధానం అవుతుంది."

ఒక కంసాలినో, న్యాయవాదినో, వైద్యుణ్ణో తయారుచేయడం విశ్వవిద్యాలయాల దృక్పథం కాదు. వారి వారి వృత్తులనూ, వ్యావహారికాలనూ, నిరాఘాటంగా, హాయిగా నిర్వర్తించుకొగల శక్తిగల సంస్కృతి సంపన్నులను తయారుచేయడమే విశ్వవిద్యాలయాల లక్ష్యం. కనుక యువకులలో విశాలదృష్టిలో వ్యవహరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. వృత్తి నుర్మాలను తెలుపాతి జీవితంలో నేర్చుకునే అవకాశాలు ఎప్పుడూ ఉంటవి. వాటిని నేర్చుకోడం కోసమని విశ్వవిద్యాలయాలకు వెళ్ళనవసరం లేదు."

"భీమా వ్యాపారంలో శాస్త్ర విజ్ఞానం గల యువకులను వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాను. విషయాలన్నీ క్షుణ్ణంగా తెలిసినవారు అనే విశాలార్థంలో శాస్త్రవిజ్ఞానంగల అనే పదాన్ని ఇక్కడ వినియోగించాను. రకరకాల వ్యక్తులతో వ్యవహరించవలసి ఉంటుంది కనుక భీమా వ్యాపారంలో పనిచేసే వారికి విద్యాపాటవం ఉండాలి, సభ్యత బాగా తెలిసినవారై ఉండాలి."

బాగా తెలుసుకోవాలి

"వివిధ విషయాలనూ భీమా వ్యాపారంలో పని చేసేవారు బాగా పరిశీలించి అన్ని సంగతులనూ అవగాహన చేసుకోవాలని కోరుతున్నాను. మనము ఇప్పుడు స్వతంత్రులము. కనుక అందుకు అనుగుణమైన శీలసంపద నలవరచుకోవాలి. ఏకోలే జాతీయం చేసేశారు గదా అనే తూష్ణీంభావం భీమా వ్యాపారంలో పని చేసేవారికి తగదు. పట్టాదారులు కూడా అట్లా అనుకోరాదు. 1957 జాగోళిక పరిశోధనల సంవత్సరం-చదివసంవత్సరాల తరువాత ప్రతి పదకొండవ సంవత్సరమూ ఇటువంటిదే."

"ఈ యేడు నూర్యుడు మనకు చాలా చేరువలో ఉంటాడు. తత్ఫలితంగా పనులు బాగా జరుగుతవి. జీవిత భీమా వ్యాపారాన్ని ప్రభుత్వపరం చేశారు కనుక భారతదేశ సమస్య అయిన గ్రామాల సమస్యను పరిశీలించి పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను. అంకెలు ఆశారంగా అభ్యున్నతిని లెక్కవేసే పద్ధతిని వదలి ప్రతి పరిస్థితినీ వివరంగా పరిశీలించండి."

సభికులకు హైదరాబాదు భీమాసంస్థ అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. రామమూర్తి స్వాగతం చెప్పారు.

భీమా వ్యాపారంలో పనిచేసేవారి శక్తి సామర్థ్యాలనూ, ఇకముందు ఈ వృత్తి చేయదలచినవారి శక్తి సామర్థ్యాలనూ పెంపొందించే ఉద్దేశంతో ఈ సంస్థను ఏర్పాటుచేశారు. బొంబాయిలోని భీమాసంస్థల సహాయ్యకు అనుబంధ సంస్థ ఇది. భీమావ్యాపార విషయిక పరీక్షలను ఏర్పాటుచేసి డిప్లొమాలను ఇస్తారు. ఇందుకు అణుగుణంగా ఉస్మానియా విశ్వవిద్యాలయంతో సమాలోచనలు జరిపి ఒక విద్యామండలిని ఏర్పాటు చెయ్యాలనుకుంటున్నారు.

ఎన్నికల ప్రచారానికి చలన చిత్రాలు

బొంబాయిలో కాంగ్రెసు తలపెట్టిన కొత్త పద్ధతి

బొంబాయి, జనవరి 14: రానున్న ఎన్నికల్లో బొంబాయి నగరంలో ఎన్నికల ప్రచారానికి కొత్త పద్ధతి అనుసరించబోతున్నారు. ఇది చాలవినంగా కూడ వుంటుంది.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యస్. కె. పాటిల్ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఈ విషయం వెల్లడిస్తూ ఈప్రచారంలో బొమ్మలు, శబ్ద చిత్రాలు కూడా వుంటాయనిఅన్నారు.

"అనేక ప్రచార శకటములకుతోడుగా ఐరోపానుండి తెప్పించిన శకటమును సర్వప్రచార సాధనముగా వినియోగిస్తాం. అందులో సినిమా ప్రొజక్టరు, శబ్దగ్రాహణ, శబ్దవిస్తరణ పరికరములు వుంటాయి. గత ఐదేళ్ళలో కాంగ్రెసు ప్రభుత్వం చేసిన పనిని 750 అడుగుల చలన చిత్రంగా ప్రదేశ్ కాంగ్రెసు తయారు చేయిస్తున్నది. లక్షల కొలది గోడలకు అతికించే ప్రకటనలు రంగులతో తయారు అవుతున్నాయి. వానిని దేశం అంతకు సప్లయి చేస్తారు. నగరంలో ఎన్నికల ప్రచారం నిమిత్తం లక్షమంది స్వచ్ఛంద సేవకులను సమకూర్చాము. ఇరవై నాలుగునియోజక వర్గాలలో నాలుగు వేల మంది చొప్పున ఇంటింటికి వెళ్ళి ప్రచారం ప్రారంభిస్తారు. గట్టిగా పోట్లాడ వలసివుంది. కాని వానిని హుందాగా చేస్తాం. ఇతర పార్టీల పేర్లుగాని అభ్యర్థుల పేర్లుగాని ఉపన్యాసములలో రాకూడదని మా కార్యకర్తలకు సూచనలు ఇచ్చాం. అవసరమైనప్పుడు ప్రతిపక్ష కార్యక్రమమునువిమర్శిస్తూ కాంగ్రెసు కార్యక్రమమును ప్రజలకు విన్నవించుకుంటాము. నెహ్రూగాక ఇతర జాతీయ నాయకులనేక మంది ప్రచారానికి వస్తారు. నగర నియోజక వర్గమునుండి పోటీ చేస్తున్న రాయబార శ్రేష్ఠుడు శ్రీ కృష్ణమీనన్ తన నియోజక వర్గంలోనే గాక ఇతర నియోజక వర్గాలలో కూడ ప్రచారం చేయగలరని శ్రీ పాటిల్ తెలియజేశారు.

ఆంధ్రనుంచి రాజ్యసభకు ఎన్నిక

నాయుకంటి శంకరెడ్డి దరఖాస్తు నిరాకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కాకినాడ, జనవరి 13: ఆంధ్ర శాసనసభ నియోజక వర్గంనుంచి రాజ్యసభకు శ్రీమతి యశోదరెడ్డి ఎన్నిక చెల్లదంటూ ఆ ఎన్నికలో పోటీచేసిన శ్రీ నాయకంటి శంకరరెడ్డి పెట్టుకున్న దరఖాస్తును ఆంధ్రఎన్నిక ట్రిబ్యునల్ నిన్న త్రోసిపుచ్చినది.

ఆంధ్ర ఎన్నిక ట్రిబ్యునల్‌లో శ్రీ టి. హెచ్. ఎమ్. సదాశివయ్య, శ్రీ శ్రీ నరసింహాచారి, శ్రీ మాదిరెడ్డి సీతారామయ్య సభ్యులు, ట్రిబ్యునల్ జనవరి 7 నుంచి 12 వ తేదివరకు ఇక్కడ సమావేశమై మూడు ఎన్నికల దరఖాస్తులపై వాదోపవాదాలు విన్నది. మొదటిది ఆంధ్ర శాసనసభ నియోజక వర్గంనుంచి రాజ్యసభకు శ్రీమతి యశోదారెడ్డి ఎన్నిక చెల్లదంటూ శ్రీ శంకరరెడ్డి పెట్టుకున్న దరఖాస్తు.

దరఖాస్తుదారు వాదించినట్లుగా, శ్రీమతి యశోదారెడ్డి ఎన్నిక అయినప్పుడు ఆమె వయసు 28 సంవత్సరాలా లేక శ్రీమతి యశోదారెడ్డి వాదించినట్లు ఆమె వయసు 30 సంవత్సరాలా అన్నది ప్రధాన సమస్య. పాఠశాలలో చేరినప్పుడు సమోదు అయిన పుట్టిన తేదీకి సంబంధించిన వివరాలు ఆధారాలు ట్రిబ్యునల్ నిరాకరించినది. జనన రెజిస్టర్‌లో నమోదు అయిన తేదిని అంగీకరిస్తూ, శ్రీమతి యశోదారెడ్డికి అనర్హతలేదని నిర్ణయించినది. శ్రీ శంకరరెడ్డి దరఖాస్తును నిరాకరిస్తూ, ట్రిబ్యునల్ తీర్పు చెప్పినది.

బొబ్బిలి నియోకవర్గంనుంచి ఆంధ్ర శాసనసభకు ఎన్నిక చెల్లదంటూ దాఖలు అయిన దరఖాస్తుపై జనవరి 23 వ తేదిని తీర్పును చెప్పనున్నట్లు ట్రిబ్యునల్ ప్రకటించినది. పార్వతీపురం నియోజక వర్గంనుంచి ఎన్నికకు సంబంధించిన దరఖాస్తుమీద వాదోపవాదాలు ఇంకా పూర్తికాలేదు.

కేరళలో కమ్యూనిస్టు అభ్యర్థులు

126 లో 100 స్థానాలకు పోటీ

ఎర్నాకులం, జనవరి 14: కమ్యూనిస్టు పార్టీ కేరళరాష్ట్ర సంఘం ఇవాళ కేరళరాష్ట్ర శాసనసభకు, లోకసభకు పార్టీ అభ్యర్థుల మొదటి జాబితాను ప్రకటించింది. త్రిచూర్, మలబార్ జిల్లాలకు చెందిన వారి పేర్లు ఈ జాబితాలో వున్నాయి. మిగిలిన ప్రాంతాల జాబితాను రెండుమూడు రోజుల్లో ప్రకటిస్తారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్, కె. దామోదరన్, కె. కె. వరియర్ లోకసభకు, శ్రీ సి. అచ్యుతమీనన్, శ్రీ ఇ. యం. ఎస్. నంబూద్రిపాడు శాసనసభకు పోటీచేస్తున్నారు. మొత్తం 126 స్థానాలలో 100 స్థానాలకు కమ్యూనిస్టుపార్టీ పోటీచేస్తుందని కేరళ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అచ్యుతమీనన్ చెప్పారు.

బిచ్చగత్తె దొంగ దరఖాస్తు కొట్టివేత

న్యాయవాది సంజాయిషీకి శ్రీ ముఖం జారీ

హైదరాబాదు, జనవరి 11: తన భర్త కూతురూ, అల్లుడూ అప్పనపల్లి రైలుప్రమాదంలో చనిపోయినందువల్ల తనకు రు 55,200 పరిహారం ఇప్పించవలసిందిగా నాగమ్మ అనే బిచ్చగత్తె పెట్టుకున్న దరఖాస్తును రైల్వేశాఖ నష్టపరిహారం చెల్లించేశాఖ కమీషనరు కొట్టివేశారు.

నాగమ్మ భర్త ఇదివరకే మరణించాడనీ, కూతుర్నీ అల్లుడు వదలివేశాడనీ, అల్లుడూ కూతురూ క్షేమంగానే ఉన్నారనీ పోలీసు దర్యాప్తులో తేలింది. దరఖాస్తు నిరాధారమైనదని లోనికివేయడం జరిగింది. న్యాయవాదుల అక్రమవర్తన చట్టంప్రకారం ఎందుకు శిక్షించరాదో తెలియచేయవలసిందిగా నాగమ్మ తరఫున దరఖాస్తు దాఖలు చేసిన న్యాయవాదికి రైల్వేశాఖ నష్టపరిహారాల వ్యవహారాలశాఖ కమీషనరు శ్రీ ముఖం జారీచేశారు.

ఆర్థిక సంఘ నివేదిక

ఆగస్టు ఆఖరుకు సమర్పణ

జయపూరు, జనవరి 13: ఆర్థిక సంఘ నివేదిక ఈ ఏడాది ఆగస్టు ఆఖరుకు భారత ప్రభుత్వానికి అందుతుందని అధ్యక్షుడు శ్రీ కె. సంతానం నేడు బిలేఖరులతో చెప్పారు. రాజస్థాన్ ప్రభుత్వ ఆర్థికాధికారులతో ఆదాయపు పన్ను, ఎక్సయిజు సుంకం, మరణసుంకం మొదలైనవాటి కేటాయింపుల గురించి చర్చించారు.

ఖనిజ సంపదల పూర్తి వినియోగం జరిగితే రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఎంతో అభివృద్ధి చెందగలవని అన్నారు.

'ఒరిస్సా అభ్యున్నతికి హీరాకుడ్ అంకితం'

డామ్‌కు ప్రారంభోత్సవంచేస్తూ నెహ్రూ ప్రకటన

హీరాకుడ్, జనవరి 13: "దేశాన్ని ప్రస్తుత దారిద్ర్యావస్థనుంచి ఉద్ధరించటానికి, 35 కోట్ల భారతీయులు సమిష్టిగా కృషిచేయటం అవసరం. మన ఆశయాభిముఖంగా, అకుంఠిత ధైర్య విశ్వాసాలతో యీ అఖండయాత్రను మనము నిర్వహించాలి. బ్రహ్మాండమైన యీ హీరాకుడ్ ప్రాజెక్టును, ఒరిస్సా ప్రజల అభ్యున్నతికి అంకితం చేస్తున్నాను." అని యీ సాయంత్రం హీరాకుడ్ డామ్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ నెహ్రూ చెప్పారు.

ఈ ప్రారంభోత్సవానికి సూచనగా పైరను ధ్వనులు ప్రతిధ్వనించాయి. అనేకసార్లు తుపానులను ప్రేల్చటం జరిగింది. రంగురంగుల మతాబాలను తదితర మందుగుండు సామగ్రిని కాల్చారు. ఉత్సవం పూర్తి అయ్యేసరికి అస్తంగత సూర్యుని అరుణకాంతులలో ప్రాజెక్టు ప్రాంతం యావత్తూ మునుక వేసింది. శ్రీ నెహ్రూ, డామ్‌కు సంబంధించిన ఒక మీటను నొక్కేసరికి అంతవరకు స్థిమితంగాఉన్న మహానదీ జలాలు తొలుములుగుండా, ఒక్క పర్యాయం కాలువలలోనికి ఘోషనదూకాయి.

ఈ ఉత్సవానికి సుమారు 50 వేల మంది ప్రజలు వచ్చారు. ఒరిస్సా గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్, ముఖ్యమంత్రి డాక్టర్ మాహిత్యమహాతాబ్, కేంద్ర నీటివనరుల మంత్రి శ్రీ జి.ఎల్. నందా, తదితర ప్రముఖులతోబాటు యీ డాము నిర్మాణంలో పాల్గొన్న ఉద్యోగులు, కార్మికులు కూడా యీ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

తమ ప్రసంగంలో శ్రీ నెహ్రూ యింకా యీ విధంగా అన్నారు. "ఇవాళ మన మహత్తర స్వప్నం ఒకటి రూపుదాల్చింది. ఇప్పటి వరకు వెనుకబడి ఉండిన ఒరిస్సా రాష్ట్ర చరిత్రలో ఒక నూతనాధ్యాయం ఆరంభం అయింది.

శ్రామికప్రజలే మన దేవతలు

"ఒరిస్సా దేవాలయాలు జగత్ప్రసిద్ధమైనవి. ఇక్కడి ప్రజలుగూడా మహాశక్తిమంతులని వినికిడి. అయితే ప్రస్తుత పరిస్థితులలో మీకు చేతురహస్యుడి గోపురాలు అవసరం అయినాయి. అసలు భారతదేశమే ఒక మహత్తరమైన దేవాలయము. పాలాలో చెమట ఓడ్చి కృషిచేసే శ్రామిక ప్రజలే మన దేవతలు.

ఇనుము, ఉక్కు, విద్యుత్తు

"విజ్ఞానం, మూలమూలలకూ వ్యాప్తిగాంచిన యీ యుగంలో ఒకదేశం సాధించిన అభివృద్ధికి, అక్కడ ఉత్పత్తి అయ్యే ఇనుము, ఉక్కు, విద్యుచ్ఛక్తులే కొలబద్దలు. అలాంటి ఇనుము, ఉక్కుల సప్లయిని వృద్ధిపరచటానికి వివిధ ప్రాంతాల్లో ఫ్యాక్టరీల నిర్మాణం కొనసాగుతున్నది. రూర్కెలా వద్ద తయారవుతున్న ఫ్యాక్టరీ దీనికి సంబంధించినదే. ఇనుము, ఉక్కులతో పాటు, హీరాకుడ్, నంగాల్ లాంటి బృహత్పథకాలద్వారా, విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి గూడా తీవ్రకృషి జరుగుతున్నది. ఈ విద్యుచ్ఛక్తి సహాయంతో ద్వితీయ ప్రణాళికలో పరిశ్రమలకు అధిక ప్రాధాన్యాన్ని యివ్వాలని సంకల్పిస్తున్నాము. కాబట్టి ప్రస్తుత విజ్ఞానయుగానికియీ ఇనుము, ఉక్కు, విద్యుత్తు, త్రిమూర్తులు అనటం అతిశయోక్తికాదు.

"పరిశ్రమలు ముఖ్యం అని చెప్పటంలో, మన ఐక్యత్వానికి ఆధారభూతమైన భూమి ప్రాధాన్యాన్ని విస్మరించటం తగదు. అసంఖ్యాకమైన మన నదీ ప్రవాహాలను నిరోధించి, రైతుకు ఉపయోగకరమైన విధంగా నీటివనరులను కల్పించటానికి ప్రయత్నం జరుగుతున్నది.

"హీరాకుడ్ నిర్మాణంలో చాలా ద్రవ్యం వృథాఅవుతున్నదని పార్లమెంటులోను, ఇతరత్రాగూడా ఒక వివాదం బయలుదేరింది. అలాంటి బ్రహ్మాండమైన ప్రణాళిక నిర్వహణలో కొంత అయినా దుబారా జరగకుండా నిరోధించటం దుస్తరము. అయినప్పటికీ ప్రజాద్రవ్యాన్ని ఖర్చుపెట్టేటప్పుడు, అది దుర్వినియోగం గాకుండా, జాగ్రత్త వహించటం అవసరమని మరొకసారి చెబుతున్నాను. వ్యక్తుల నామధేయాలను విస్మరించటం జరుగవచ్చును గాని, వారు ఆచరించిన మహత్తరకృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుంది.

భారత ఇంజనీర్ల ప్రతిభ

ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని యావత్తు భారత ఇంజనీర్లే నిర్వహించటం, యిందులోని ప్రత్యేకత. అంతకూత్రం చేతి విదేశీ సహాయాన్ని మనం తృణీకరిస్తామని కాదు. అవసరాన్ని బట్టి వీరి సహాయ, సహకారాలనుగూడా మనము తప్పక స్వీకరిస్తాము."

421 మందికి బహుమతులు

హీరాకుడ్ డామ్ నిర్మాణంలో ప్రతిభావంతంగా కృషిచేసిన 421 మంది పనివారికి శ్రీ నెహ్రూ బహుమతులను పంచిపెట్టారు.

1960 నాటికిలో డాము నిర్మాణం పరిసమాప్తి అయినప్పుడు ఒరిస్సా సుభిక్షం అవుతుంది. తరచుగా సంభవించే వరదలు నిలిచిపోయి సంవత్సరం పొడుగునా 25 లక్షల

ఆయుధ విసర్జనకు అమెరికా కొత్త పథకం

సమితి ప్రత్యేక సమావేశంలో చర్చించాలని రష్యా సూచన

న్యూయార్కు, జనవరి 14: ఆయుధ నిసర్జనకు అమెరికా ప్రతినిధి ప్రతిపాదించిన ఐదు సూత్రాలను, ఎంతో శ్రద్ధగా పరిశీలించవలసి ఉన్నదనీ, ఈ ప్రణాళికను చర్చించడానికి సమితి ప్రత్యేక సమావేశం జరగాలనీ సమితి రాజకీయ సంఘంలో రష్యా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ వాసిలీకుజ్నెత్సోవ్ ప్రతిపాదించారు.

ఆయుధ విసర్జనకు అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్ సమితి రాజకీయ సంఘ సమావేశంలో ఐదు సూత్రాల పథకాన్ని ప్రతిపాదించారు. ఇప్పుడు అణ్వస్త్రాలను తయారు చేయడానికి వినియోగించే పదార్థాలను ఇక శాంతి కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని ఈపథకంలో పేర్కొన్నారు మారణాయుధాలపైనా, ప్యయారణ్ప్రేలుడు పరికరాలపైనా అంతర్జాతీయ ఆధిపత్యం ఉండాలనికూడా అందులో సూచించారు. అణ్వస్త్రాలపరీక్షలన్నిటినీ ప్రమేయం లేనిదిగా ప్రకటించాలనీ; సైనికశక్తి తగ్గింపుకు సమర్థ సర్వేక్షణను ఏర్పాటు చేయాలనీకూడా ఈయన తెలిపారు

అమెరికా తన సైనిక బలాన్ని కొద్దిగా కాదూపరే, భారీగానైనాసరే తగ్గించడానికి సుముఖంగా ఉందనీ, అలా ఈ విధంగా తీసికొన్న చర్యలపై శాశ్వతంతమైన పరిశీలన ఉండాలనీ శ్రీ లాడ్జ్ తెలిపారు ఇలాంటి పరిశీలన లేకపోయినట్లయితే, వివిధ అనుమానాలు బయలుదేరి అసలు కార్యక్రమం కొనసాగుతుందనీ, ఒక రకం ఆరోపణలు చేసికొనడమే అవుతుందనీ ఆయన అన్నారు.

ఐదు సూత్రాలు

శ్రీ లాడ్జ్ సూచించిన ఐదు సూత్రాలు [illegible] ఆయుధాల ప్రయోగం తగ్గించివేయడం. (2) హఠాత్తు దాడులు జరపడానికి వీలులేకుండా ఆవకాశాలు కల్పించడం; ఈ విధంగా యుద్ధప్రమాదాన్ని అరికట్టడం. (3) ప్రజల జీవిత ప్రమాణాలను అభివృద్ధిచేయడానికి వీలుగా సైనిక వ్యయం తగ్గించడం; (4) విజ్ఞానశాస్త్రం లోనికి పంపించే పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను కేవలం శాస్త్రీయ, శాంతి విధానాలకు మాత్రమే వినియోగించడం. (5) ఉద్రేక పరిస్థితిని తొలగించి, క్లిష్ట రాజకీయ సమస్యల పరిష్కారానికి దోహదం చేయడం

ఆయుధవిసర్జన ఉపసంఘంలో జరిపే సంప్రదింపులపై ఈ ఐదు సూత్రాలపైనా వివరాలు రూపొందించవచ్చునని శ్రీ లాడ్జ్ అన్నారు. ఈ ఉపసంఘంలో అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్, ఫ్రాన్సు, కెనడా దేశాల ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు

ఆయుధాలపై అంతర్జాతీయ ఆధిపత్యం

"సకల మారణాయుధాలపైనా అంతర్జాతీయ ఆధిపత్యం ఉండాలి. వీటిని వినాశనానికి ఎంతోమాత్రం ఉపయోగించ కూడదు. ఈ ఆయుధాల ఉపయోగం కూడా అంతర్జాతీయ పర్యవేక్షణకు కట్టుబడి ఉండాలి. ప్రస్తుత అణుయుగాన్ని ఉపసంహరించుకొనడానికి గాని, అణుశక్తి అభివృద్ధిని తారుమారు చేయడానికి గాని అవకాశం లేదు. ఇందువల్ల ఈ మానవ జాతి శ్రేయస్సుకు మనం చేయగలిగిందల్లా ఒక్కటే. ఈ అణ్వస్త్రాల ఉత్పత్తిపైనా, ఉపయోగంపైనా అంతర్జాతీయ ఆధిపత్యం నెలకొల్పాలి. వీలుకు పదార్థాలన్నిటినీ శాంతివిధానాలకు ఉపయోగించడానికి అమెరికా సర్వసిద్ధంగా ఉంది. అణుశక్తిని నిర్మాణాత్మక కార్యక్రమాలకు వినియోగించడంలో తక్కిన దేశాలన్నిటినీ అమెరికా ప్రోత్సహిస్తుంది. ఇలాంటి ఒప్పందం చేసుకోవడంవల్ల అణ్వస్త్రాల స్థాయిలను పూర్తిగా తగ్గించడానికి అవకాశం ఏర్పడుతుంది."

పరిమిత పర్యవేక్షణకు అప్పుడు కూడా సిద్ధమే

"మరొక విషయం కూడా స్పష్టం చేస్తున్నాను. నాకన్న ప్రతినిధులు పేర్కొనట్లు అమెరికా జరిపే అణ్వస్త్రాల ప్రయోగాలను మందుగానే తెలపడానికీ, ఈ పరీక్షలను పరిశీలించడానికీ కావలసిన పద్ధతులను రూపొందించడానికి అమెరికా సిద్ధంగా ఉంది. ఈ ప్రయోగాలపై పరిమిత అంతర్జాతీయ పర్యవేక్షణ ఉండడానికి కూడా అమెరికా అంగీకరిస్తుంది.

"సైనిక, ఆయుధబలాల తగ్గింపును తగిన పర్యవేక్షణలో జరపాలి. ప్రథమ దశలో అమెరికా, సోవియట్ యూనియన్లు తమ సైన్యాలను సరి 25 లక్షలకూ, బ్రిటన్, ఫ్రాన్సులు ఏడున్నర లక్షలకూ సైన్యాలను తగ్గించాలి. ఈ లక్ష్యాన్ని సాధించడానికి తగిన పర్యవేక్షణ ఉండాలని అమెరికా భావిస్తోంది. ఈ పరిశీలనలో సైనిక పర్యవేక్షణ కూడా వుండాలి. ఈసైనిక పరిశీలనకు పోటుగా, కీలక సైనిక కేంద్రాలలో, పరిశీలకులను ఉంచాలన్న సోవియట్ ప్రధాని సూచనను కూడా అమెరికా ఆమోదిస్తోంది. వివిధ దేశాల ముఖ్య విశ్వాసం ఉన్నట్లయితే సైనిక తగ్గింపు కార్యక్రమాన్ని అమలు చేయడం సులభం అవుతుంది. ఒప్పందాన్ని ఎంతవరకూ అమలు చేస్తున్నదీ పరిశీలించడానికి శక్తివంతమయిన అంతర్జాతీయ పర్యవేక్షణ అవసరం. ప్రస్తుత క్లిష్ట సమస్యల పరిష్కారంలో, కొంతవరకూ అభివృద్ధి కలిగే సర్వతోముఖ సూచించిన సంఖ్యకు మించి సైన్యాలను తగ్గించడానికి అమెరికా అంగీకరించదు. కాని ప్రథమ దశగా ఈ తగ్గింపు చేస్తే, క్లిష్ట సమస్యల పరిష్కారానికి అనువయిన వాతావరణం తిప్పకుండా ఏర్పడుతుంది."

"విశ్వాసకోశం లోనికి పంపే పరికరాలపైకూడా అంతర్జాతీయ ఆధిపత్యం ఉండాలి. ఈ నవీన శాస్త్రరంగములో భవిష్యత్తులో మానవశక్తిని నిర్దిష్టంగా చెప్పలేము. అందువల్ల ఇలాంటి పరికరాలను కేవలం శాంతి, శాస్త్రీయవిధానాలకు మాత్రమే ఉపయోగించేటట్లు ఒప్పందం కుదుర్చుకోవాలి. అమెరికా రూపొందిస్తున్న కృత్రిమ ఉపగ్రహాల కార్యక్రమంలోను, ఇతర కార్యక్రమాలలోను, ఆధిపత్యం ఉండాలనికి అమెరికా అంగీకరిస్తోంది. యుద్ధప్రమాదాల నివారణకు వీలుగా మాతాత్తుగా దాడులు జరగడానికి అవకాశంలేకుండా చేయాలి. ప్రపంచంలోని కీలక ప్రాంతాలన్నీ అందరికీ తెలుసు. యుద్ధనివారణకు ఈసమాచారం కొంతవరకూ సహాయం చేస్తుంది. కాని ఆకాశ, నాకాది పర్యవేక్షణలు లేకుండా ఈప్రమాదంపూర్తిగానివారణ కాదు. ఈ పరిశీలనకు 1955 లో జినీవాలో శ్రీ ఐసెన్‌హోవర్ సూచించిన వైమానిక పర్యవేక్షణకు, లేదా మరొక సూచనకు అమెరికా ఆమోదిస్తుంది. ఆయుధాలతగ్గింపు సైనికేతర రాజ్యాలతమ దృష్టినికేంద్రీకరిస్తే, ఒక్కపక్షం రోజులలో ఒప్పందం కుదురుతుంది."

ఐక్ పథకంపై రష్యా విమర్శ

అమెరికా ప్రతినిధి అనంతరం సోవియట్ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ కుజ్నెత్సోవ్ మాట్లాడారు. ఈ ఉపన్యాసంలో మొదట పశ్చిమాసియాపై ఐసెన్‌హోవర్ పథకాన్ని తీవ్రంగా విమర్శించారు. సామ్రాజ్యవాదశక్తుల వ్యాప్తికే ఈ పథకం ఉపయోగపడుతుందనీ, దీనివల్ల పశ్చిమాసియా శాంతి భద్రతలకు అత్యంత ప్రమాదం ఏర్పడుతోందనీ ఆయన అన్నారు. ఆయుధ విసర్జనపై ఒప్పందం కుదుర్చుకొనడాన్ని పశ్చిమ రాజ్యాలు అప్పటికప్పుడు వాయిదా వేస్తున్నాయనీ, అందరూ అంగీకరిస్తే ఒడంబడికకు దరవడంలో విలంబం ఉండదనీ కూడా ఆయన అన్నారు.

పరిష్కారం కాకుండా ఉన్న అంతర్జాతీయ సమస్యలకూ, ఆయుధవిసర్జనకూ సంబంధం లేదని శ్రీ కుజ్నెత్సోవ్ అన్నారు. నవంబరు 17న శ్రీ బుల్గానిన్ చేసిన సూచనలు ఆయుధ విసర్జన ఒప్పందానికి మంచి ప్రాతిపదిక కాగలవన్నారు.

అణ్వస్త్రాలను తక్షణమే నిషేధించాలి

అణు, ఉదజని ఆయుధాల ప్రయోగాలను తక్షణమే నిషేధించాలని శ్రీ కుజ్నెత్సోవ్ తీర్మానం ప్రతిపాదించారు. ఈ సందర్భంలో ఆయన మరికొన్ని సూచనలు కూడా చేశారు. (1) జగత్తులో ఉన్న అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సుల సైన్యాలను 1957 సంవత్సరంలో మూడో వంతుకు తగ్గించాలి. (2) అట్లాంటిక్ ఒప్పందంలోని రాజ్యాలలోని మూడు పాశ్చాత్య అగ్రరాజ్యాల సైనికులను, వార్సా ఒప్పందం రాజ్యాలలోని సోవియట్ సైనికులను 1957 లో చేయవలసిన తగ్గింపును గురించి పరిశీలించాలి. (3) ఇతర దేశాలలోని సైనిక స్థావరాల వన్నిటిని వచ్చే రెండు సంవత్సరాలలోనూ పూర్తిగా రద్దు చేయాలి. (4) వచ్చే రెండు సంవత్సరాలలోను సైనిక ఖర్చును తగ్గించాలి. (5) ఆయుధ విసర్జన ఒప్పందాన్ని అనరణలో పెట్టడంపై శక్తివంతమైన అంతర్జాతీయ పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి. అట్లాంటిక్, వార్సా ఒప్పందాల రాజ్యాలలోని పశ్చిమ, తూర్పు పరిహద్దులలో 500 మైళ్ల పర్యంతం ఆకాశమార్గంలో ఫోటోలు తీయాలన్న బుల్గానిన్ ప్రతిపాదనను ఆచరణలో పెట్టాలని ఆయన అన్నారు.

భారతదేశంతో సహా మరొక శిక్షణ రాష్ట్ర సమావేశం జరగాలని స్విట్జర్లాండు ప్రభుత్వం ప్రతిపాదించిన సూచనను అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు నిరాకరించినందుకు ఈయన సంతాపం వెల్లడించారు.

సమితి ప్రత్యేక సమావేశం

అమెరికా ప్రతినిధి ప్రతిపాదించిన ఐదు సూత్రాలను పరిశీలించడానికి సమితి ప్రత్యేక సమావేశం జరగాలన్నారు. అమెరికా ప్రణాళికను శ్రద్ధగా పరిశీలించాలనీ, ఈ పథకాన్ని సోవియట్ యూనియన్ జాగ్రత్తగా పరిశీలిస్తుందనీ మాత్రం ఆయన అమెరికా ప్రతినిధి సూచనలపై వ్యాఖ్యానం చేశారు. ఈ ప్రత్యేక సమావేశం జరిగే తేదీని ఆయుధవిసర్జన ఉపసంఘం పరిశీలించాలని కూడా ఈయన తీర్మానంలో కోర్కెన్నారు.

సోవియట్ ప్రతినిధి చేసే తీవ్ర విమర్శను నిలుపు చేయాలని రాజకీయ సంఘం అధ్యక్షుడు విక్టర్ హాంబ్రో మూడు సార్లు ప్రయత్నించారు. కాని విఫలులయ్యారు. ఒకసారు మాత్రం అమెరికా ప్రతినిధి లేచి, సోవియట్ ప్రతినిధిచేసే ఆరోపణలో ఎంతమాత్రం నిజం లేదన్నారు.

వార్సాలో ఉపసంఘ సమావేశం

ఆయుధ విసర్జన సంఘంలోని అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సు, కెనడా ప్రతినిధుల మధ్య ఆయుధ విసర్జన సూత్రాలపై ఒప్పందం కుదిరిందనీ, దీనికి సంబంధించిన వివరాలను రూపొందించడానికి మార్చిలో లండన్‌లో సమావేశం కావడానికి అంగీకరించారనీ తెలుస్తోంది. ఆయుధ విసర్జనకు ఉన్నత అధికార ప్రమాణంలో జరిగే సమావేశాన్ని సోవియట్ యూనియన్ సమర్థిస్తుందని శ్రీ కుజ్నెత్సోవ్ తెలిపారు.

మాక్మిలన్ మంత్రివర్గం

బ్రిటన్‌లో పలుపురి అసంతృప్తి

లండన్, జనవరి 14: శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ నెలకొల్పిన ప్రభుత్వంలో, విదేశాంగమంత్రిగా తిరిగి శ్రీ సెల్విన్ లాయడ్‌నే నియమించినా, శ్రీ లాయడ్ తాత్కాలికంగా మాత్రమే నియమితుడైనాడని కొంతమంది భావిస్తున్నారు. విదేశాంగమంత్రి పదవిలో ఈయన్ను అట్టే పెట్టడం ఈ దేశంలో ఒక్కటోరి అభివృద్ధిని కోరేవర్గానికి తప్ప మరి ఎవ్వరికీ నచ్చినట్లు లేదు. అందువల్ల కొంతకాలంలో ఈయన్ను నూర్చివచ్చునని భావిస్తున్నారు.

శ్రీ మాక్మిలన్ మంత్రివర్గంలో శ్రీ ఆర్. ఎ. బట్లర్, శ్రీ పీటర్ థోర్నీక్రాఫ్ట్, శ్రీ డంకన్ శాండీస్, శ్రీ అలాన్ లెన్నాక్స్ బాయిడ్, శ్రీ డేవిడ్ ఎకిల్స్, సైకోంట్ హైయిల్ షాం, మాక్డొనాల్డ్ శాలిస్‌బరీ, సర్ పెర్సీ మిక్స్ ప్రభృతులు వున్నారు. ఇందులో బ్రిటిషు ఆర్థిక మంత్రిగా శ్రీ థోర్నీక్రాఫ్ట్ నియమితులైనారు.

బ్రిటిషు రాణి ఎలిజబెత్తు సర్ వాల్టర్ మాంక్టన్‌ను, లాయడ్ జార్జిని, పాట్రిక్ హేప్ బర్న్‌ను ప్రభువులను చేసింది. శ్రీ లాయడ్ జార్జిని, సర్ మాంక్టన్‌ను, శ్రీ మాక్మిలన్ తన మంత్రివర్గంలో చేర్చుకోలేదు. అట్లాగే యుద్ధ మంత్రిగా పనిచేసినా శ్రీ ఆంథోనీ హెడ్‌ను కూడా తీసేశారు.

శ్రీ మాక్మిలన్ ఈ మంత్రివర్గాన్ని మార్చినవారంతా, టోరీలలోని అభివృద్ధి నిరోధకులకు ఇది ప్రాతినిధ్యం వహిస్తున్నది అంటున్నారు.

పశ్చిమ ఆసియా కమ్యూనిస్టు ప్రాబల్యం

లెబనాన్ విదేశాంగమంత్రి అభిప్రాయం

లండన్, జనవరి 14: బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ మాక్మిలన్‌తోను, విదేశాంగమంత్రి శ్రీ లాయడ్‌తోను మాట్లాడిన అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ లెబనాన్ విదేశాంగమంత్రి డా॥ చార్లెస్ మల్లిక్ "పశ్చిమ ఆసియాలో కమ్యూనిస్టు ప్రాబల్యం అధికం అయినదని కొన్ని దేశాలలో ప్రభుత్వవిధానంగూడా, ఆ ప్రాబల్యం మార్చగలుగుతున్నదని అన్నారు.

సిరియా విషయంలో ఇది ఎంతవరకు పోయింది అని అడుగ్గా తాము ఏమీ చెప్పలేము అని డా॥ మలిక్ సమాధానం ఇచ్చారు.

ఐక్ పశ్చిమాసియా విధానం

ఇండోనీషియా విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 14: ఐక్ పథకం అరబ్ రాజ్యాలలో శాంతికొరకూ, భద్రతకు గాని దారితీయదని ఇండోనీషియా ప్రభుత్వం ప్రతినిధి ఒక ప్రకటన చేశారు.

అమెరికా స్వయంగా ఇందుకు ఇట్లు పూనుకోక, ఆ సైన్యాన్నీ, సహాయాన్నీ సమితిపరంగా వుంచితే లోకానికి ఎంతో మేలు జరుగుతుందనిగూడా ఈ ప్రతినిధి అన్నారు.

శాస్త్రవేత్తలకు నెహ్రూ విజ్ఞప్తి

(1వ పేజీ 8వ కాలం తరువాయి)

పోయిందనీ, వినాశకానికి త్రోవదీసినవారేకున్నా సత్యం కనుగొనవలసి, నా లక్ష్యం అనీ శాస్త్రజ్ఞులు చెప్పితే చాలదు. అలాంటి సమాధానాలలోకూడా సత్యాన్వేషణకు శాస్త్రజ్ఞులు ఎంతో కృషి చేయాలి. వీరి పరిశోధనలవల్ల మానవాళికి శ్రేయస్సు కలుగుతోందనీ, వీరిని తమ సాధనను విరమించమని అడగలేం. ఎన్ని అవరోధాలు వచ్చినా, నాగు ముందంబ వేయ వలసినదే."

మానవ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకోవాలి

"ప్రస్తుత వివాదస్థితులలోకూడా, వారు మానవ శ్రేయస్సునే దృష్టిలో పెట్టుకోవాలి. మనం వ్యక్తిగతం గాను, జాతిగాను ఏవో కొన్ని వివాదాలలో ముడిపడి ఉన్నాం. ప్రస్తుతం కలిగే కొన్నిఫలితాలవల్ల, చాలాదేశాలకు అనుమానమే స్థానం ఔతోంది. ఈ సంఘర్షణను రూపుమాపవలసిందే, ఇందువల్ల శాస్త్రవేత్తల కర్తవ్యాలలో మానవాభ్యుదయం అన్నది ప్రాతిపదికే విషయం. ఈ శాస్త్రీయరంగం అనుదినం ఎంతో విస్తృతిఔతోంది. భవిష్యత్తులో మానవజాతికి ఎలాంటి విఘాతం కలుగుతుందో ఊహించలేకుండా ఉన్నాం. అందువల్ల ఇంగితజ్ఞానంఉన్న ప్రతివారూ శాస్త్రంచేసే పనివల్ల శ్రద్ధవహిస్తున్నారు."

గౌతమబుద్ధుని సందేశం

"నిన్న నలందా విశ్వవిద్యాలయ ప్రాంగణం చూసినప్పుడు, ఒక్కసారిగా బుద్ధునిసందేశమూ, ఆరోజులూ గుర్తుకువచ్చాయి. సత్యాన్వేషణకు గౌతముడు మహత్తర సందేశం ఇచ్చారు. ఇతరులు ఎంతగోప్పవారైనాసరే - తుదకు గౌతముడైనాసరే - వారి మాటలపై ఆధారపడి పనిచేయకూడదని ఆయనచెప్పారు. ప్రస్తుత ప్రపంచంలో ఈసందేశం ఉన్నతస్థానాన్ని ఆధిరోహిస్తోంది. సమానం అవసరాన్ని ఆనాటి ప్రజలు అధికంగా గుర్తించాలి తోస్తుంది. శాస్త్రంలోవారు అంతగా భ ముందంజవేయకపోవచ్చు కాని, సత్యంగా జీవితాన్ని గడపడంలో వారంతో ముందడుగు వేశారు. ఇలాంటి ప్రజాన సానుభూతులను మనం కూడా అలవరచుకోవాలి."

ప్రశ్నలు, తోడిమూసవులతోను శాంతి సమస్యాత్మాలతో మెలగే వాతావరణాన్ని శాస్త్రవేత్తలు సృష్టించాలని ఈ సభకు అధ్యక్షత వహించిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ అన్నారు. ఈ సభకు వచ్చిన రెండు వేలమంది ప్రతినిధులలోను విదేశాలనుండి వచ్చినవారిలో ఏభై మంది ఉన్నారు.

రష్యా సర్వసన్నద్ధంగా ఉన్నదని అమెరికన్లకు డల్లెస్ హెచ్చరిక

వాషింగ్టన్, జనవరి 14: కమ్యూనిజంకు, పెట్టుబడిదారీ స్వాతంత్ర్యానికి జరుగుతున్న పోరాటాన్ని పశ్చిమ ఆసియా వ్యవహారం అటో, ఇటో తేల్చవచ్చునని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డల్లెస్, కాంగ్రెస్‌లో మాట్లాడుతూ అన్నారు.

ఐసెన్‌హోవర్ పశ్చిమ ఆసియా విధానాన్ని గురించి మాట్లాడుతూ "రష్యా తన విమానబలాలను, నౌకాబలాన్ను, పశ్చిమ ఆసియాను సమీపంలో కేంద్రీకరించివుంది. ఆ సైన్యాలు బల్గేరియాలో, యుక్రెన్‌లో, నల్ల సముద్ర ప్రాంతంలో వున్నాయి" అనిగూడా ఆయన ఈకాంగ్రెస్‌ను హెచ్చరించారు.

ఈ సందర్భంలో ఆయన ఈ సభకు ఇంకో విషయాన్ని గూడా తెలియజేశారు. పైన పేర్కొన్న ప్రాంతాలలో సోవియట్ సైన్యాలు పెద్దవిగా వున్నాయి. ఎప్పుడు పడితే అప్పుడు దాడిచేయడానికి సిద్ధంగావున్నాయి. ఇందులో కొత్త ఏమీలేదు. అయితే ఇవ్వాళ్లే దీనికి కొత్తిఅర్థం సన్నిహితం అవుతున్నది.

పశ్చిమాసియాను కాజేయాలని ఎత్తు

రష్యానాయకులు పశ్చిమ ఆసియాను కాజేయాలని ఆలోచించి చూస్తునే వున్నట్లుగూడా ఈసందర్భంలోడల్లెస్ ఒక ఆరోపణ చేశారు. జాగరూకులలోనే వున్న ఈ బుద్ధి ఇప్పుడు గూడా కన్పిస్తున్నది అన్నారు. ఇక ఇప్పుడు విజయం వారికళ్ళ దగ్గరకు వచ్చినట్లుగా వుంది. పరిస్థితులన్నీ వారికి అనుకూలంగా వున్నాయి. అందుచేతనే వారు మహాధైర్యంగా వున్నారు అని శ్రీ డల్లెస్ చెప్పారు,

"నీతిలేదు కాబట్టి ఏమన్నా చేస్తారు"

పూర్వం ఈప్రాంతంలో పశ్చిమ రాజ్యాలు వుండేవి కాబట్టి రష్యా ముందుకు కదలడానికి వీలు లేకపోయిందని, ఇప్పుడు అనేక కారణాలవల్ల ఆరాజ్యాలు రష్యాను ఎమీ చెయ్యలేనిస్థితి ఏర్పడిందని, అందువల్ల రష్యావారు రెచ్చిపడవచ్చునని, వారికి నీతిలేదు కాబట్టి ఏమన్నా చేస్తారని శ్రీ డల్లెస్ అన్నారు.

ఈపరిస్థితులలో అరబ్ దేశాలకు అమెరికా సహాయం చెయ్యకతప్పదని, అది మార్గదర్శకత్వం ఎత్తుగ జరగాలని, అందులో బలసమర్థత, అదీ ఏమీ ఎంత సూత్రం వుండకూడదని శ్రీ డల్లెస్ విశదంచేశారు.

చర్చిల్, ట్రూమన్ పథకాల్లాగానే ఐక్ పథకం విఫలమౌతుంది

రష్యాను ఏమో చేద్దామనుకొని ఎత్తులువేస్తే లాభంలేదని శ్రీ కృష్చేవ్ ప్రకటన

బ్రిటిష్‌ముసలిసింహం తోక రూపాడించగా పశ్చిమ ఆసియాలో అమెరికా ప్రవేశిస్తోందని విమర్శ

లండన్, జనవరి 14:— సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నికితా కృష్చేవ్ నేడు ఐక్ పశ్చిమ ఆసియా విధానాన్ని ఖండించారు. బ్రిటిష్ దౌర్గత్యాన్ని నర్దిస్తూ ఈ బ్రిటిష్ 'సింహం' ముసలిదైపోయింది. బలహీనపడిపోయింది. గొంతు పూడినదైంది. ఈ సింహంతోక ఊపిస్తూ ఊడిపోయింది అన్నారు.

శ్రీ కృష్చేవ్ తాష్కెంట్‌లో మాట్లాడుతూ ఈ మాటలు చెప్పారు: ఇప్పుడు ఈ ముసలినింహం పశ్చిమ ఆసియాలోంచి లోకముకుస్తుంటే, అక్కడికి అమెరికా సామ్రాజ్యవాదులు ప్రవేశించాలని చూస్తున్నారని, ఇదంతా రష్యాను ఏదో చెయ్యాలని, జరుగుతున్నదని, ఐక్ పథకం అంగుళ్ళనని చెప్పారు.

ఆయన ఇంకా అన్నారు: ఇంతవరకు రష్యాను ఏదో చేద్దామని సామ్రాజ్యవాదులు చాలా ఎత్తులు, పథకాలు వేశారు. చర్చిల్ ఎత్తు, ట్రూమన్ పథకం మొదలైనవాటిని చాలా చూశాము. వీటితో రష్యా ఏమో అయిపోతుందని జోస్యాలు చెప్పినవాళ్లు గూడా వున్నారు. కాని అవి ఏమీ ఫలించలేదు. రష్యా గాయాలేగా దెబ్బతగలడం బాగున్నట్టుగుంటూ అట్లాగే నిలుచివుంది. పై పథకాలన్నింటికీ ఏమవుతుందో ఐక్ పథకానికి అదేగతి పడుతుంది.

మనకు పశ్చిమ ఆసియా రాజ్యాలను కాజేద్దామని వుందని ఐసెన్‌హోవర్ అంటున్నారు. అందుచేత యీ సామ్రాజ్యవాది పథకం వేశానన్నారు.

రష్యానొద ఇటువంటి ఆరోపణచేసే వారికి కళ్ళు ఎక్కడ వున్నాయో మీరే ఆలోచించండి. ప్రపంచం అంతికీ తెలుసు. ఈజిప్టు విమానకు సైన్యాలను నడిపి దురాక్రమణకు దిగింది ఎవరు? అరబ్ రాజ్యాలను కాజేద్దామని చూచింది ఎవరు? బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేల్ లు. ఈ మూడు రాజ్యాలు అమెరికాకు కావలసిన రాజ్యాలు. ఈ రాజ్యాలు అరబ్ రాజ్యాలను తెగదాడుతుంటున్నాయి. అమెరికాగూడా దోచుకుంటోంది. అమెరికా ముందు బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేల్ లు దూర్తగాన్ని కూడదేస్తున్నట్లు కన్పించింది. అట్లా ఎందుకు చేసిందో ఇప్పుడు అందరికీ అర్థమవుతోంది. అరబ్ రాజ్యాల స్వాతంత్ర్యాన్ని సంరక్షించడానికి గాక బ్రిటన్, ఫ్రెంచి దోపిడీని కాపాడడానికి పూనిక వహిస్తున్నట్లు వ్యక్తమౌతున్నది.

బొంబాయి మార్కెట్

బొంబాయి, జనవరి 15:

కెండి రెడి	రు. 181-6-0
బంగారం రెడీ	105-15-0
పవనం	68-4-0
వేరుశెనగ విత్తులు	88-6-0
అవిశెవిత్తులు రెడి	84-8-0
అవిశెనూనె	19-4-0
ఆముదం విత్తులు	89-0-0
వేరుశెనగనూనె	18-9-0
సైగర్ విత్తులు	80-0-0

హైదరాబాదు రైతు సహకారసంస్థ

పరిశీలనకు ఉద్యోగి నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 18: హైదరాబాదు వ్యవసాయ సహకార సంస్థ వ్యవహారాలనూ కొనితాలనూ తనిఖీ చేయడానికి వ్యవసాయశాఖ ఉపడైరెక్టరు శ్రీ పి. వి. జి. కృష్ణమూర్తిని ప్రభుత్వం నియమించింది. సహకార సంస్థ చేసే పనుల నిర్వహణకు ఈ సంస్థకు బగులుగా ఏర్పాటుచేసే సంస్థ ఏవిధంగా ఉండాలనే సమస్యను వ్యవసాయశాఖ డైరెక్టరూ, సహకార సంఘాల రిజిస్ట్రారూ పరిశీలిస్తున్నారని వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చెప్పారు.

మంత్రి ఇట్లా చెప్పారు: "సహకార ఉద్యమం ఆధారంగా సామ్యవాద వ్యవస్థను నెలకొల్పడం కాంగ్రెసు లక్ష్యం. ప్రస్తుతం ఉన్న సంస్థ సరిగ్గా పని చేయలేదు కనుక రైతుల అవసరాలకు మరో ప్రత్యామ్నాయ సంస్థ అవసరం కొత్త సంస్థ నిర్మాణం వ్యవహారాన్ని పరిశీలిస్తాం ఇదివరకు సరళరాకాని సహకారసంఘాలను కూడా తాలూకా వ్యవసాయదారుల సహకార సంఘాల ద్వారా రైతులకు చక్కగా అందనేలా ఏర్పాటు చేశాం ప్రస్తుతం ఉంటున్న సంస్థ కూడా పనిచేయడం లేదు అప్పటి సంస్థను రద్దుచేస్తున్నాం తాలూకా సహకార వ్యవసాయ సంస్థ లన్నింటిలో ప్రధానంగా ఉండే సహకార వ్యవసాయ సంస్థ ఒకదానిని తప్పకుండా ఏర్పాటు చేస్తాం"

సుప్రీం సోవియట్ సమావేశం

మాస్కో, జనవరి 14 సుప్రీం సోవియట్ డిప్రవరి 5వ సమావేశ మవుతుందని టాస్ ప్రకటించింది

భారత రాయబారితో పెపిలోవ్ చర్చలు

లండన్, జనవరి 14 సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ పెపిలోవ్ నేడు మాస్కోలోని భారతి, పాక్ రాయబారులతో చర్చలు జరిపినట్లు టాస్ ప్రకటించింది

ప్రకటన

గుంటూరు జిల్లాబోర్డుకు సంబంధించిన, యీ దిగువ నుదహరించిన క్షేత్రపరీక్షలు 1957-58 సంవత్సరమునకు, దిగువ నుదహరించిన స్థలములలో ఆయా సమయములలో బహిరంగముగా గుంటూరు జిల్లాబోర్డు వారిచే వేలము వేయబడును. వేలములో పాల్గొనువారు, గుంటూరుజిల్లా గెజెటు ఎక్స్ట్రాలో ప్రకటించిన, నిబంధనలకు లోబడి పాడవలయును

తాలూకా.	రేవు	పాట స్థలము	తేదీ, సమయము
రేపల్లె	1. పెనుమూడి	రేపల్లె	12-2-57
	2. పల్లటూరు	రమదారి	మధ్యాహ్నము
	3. మోర్లోట	బంగళా	12 గం
	4. కొమరాజు గడ్డ		
	5. ఓలేరు		
తెనాలి	6. మున్నంగి	తెనాలి, ఎక్సు	18-2-57
	7. గోడవర్రు	తాలూకాబోర్డు	మధ్యాహ్నము
	8. వల్లభాపురం	ఆఫీసుబిల్డింగు	1 గం
సత్తెనపల్లి	9. బోదనం	సత్తెనపల్లి	11-2-57
	10. కోర్లూరు	రమదారి	మధ్యాహ్నము.
	11. చామర్రు	బంగళా	12 గం
	12. చింతపల్లి		
	13. మాదిపాడు		
	14. గింజుపల్లి		
	15. తాడువాయి		
	16. చిట్యాల		
పల్నాడు	17. రామాపురం	గురజాల	18-2-57
	18. కోటిపాడు	బోర్డు	మధ్యాహ్నము
	19. పుట్లపల్లి	హైస్కూలు	12 గం
	20. ఏకునంబాడ		
	21. పత్తేశాల		
	22. రామాయణపాడు		
	23. మల్లవరం		
	24. గొట్టిముక్కల		
	25. దైద		
	26. కేసుల గడ్డ		
	27. గోవిందపురం		

(సం.) ఎ వెంకటస్వామి,
ఫారెస్టు స్పెషల్ ఆఫీసరు

నమ్మకమైన
డీసిల్సు

రెండు బలిష్టమైన సమోవాలు: 165" విల్‌బేసుగల ట్రక్కు మోడ. 5 టన్నుల బరువు మోయగల పరిమాణముతో పరకుల రవాణాకారకు 190" విల్‌బేసుతో పూర్తిగ పార్వర్తు తలుపులుగల బస్సు చేసిన ప్యాసింజర్ ప్రయాణముకై నిర్మించబడినవి



పరకుల రవాణాకై

దాణ్టియుత్కృష్ట, దృఢమైన నిర్మాణము మిక్కిలి బరువు సరుకులను మోయగలదు దీని శక్తివంతమైన డీసిల్ ఇంజను ఆయిల్ వాడుక బర్చును దాలరకు తగ్గించును అది అధికముగా దాలకాలము ఎటువంటి మోటు రోడ్డు పైనను నడిపినకు ఉపయోగపడును



ప్యాసింజర్ల మీకును
పోవుటకై

పూర్తిగ పార్వర్తు తలుపులు యుండుట ప్యాసింజరు బస్సులకు అత్యుత్తమమైనది ఇందును పూర్తిగా ముందుభాగములో ఖదివైపున యుండుటవల్ల ప్యాసింజర్లకు ఎక్కువ జాగా యుండుచుయి అన్

భారత ఋషుల ప్రేమ సందేశం

పురోభివృద్ధికి ప్రధానమని నెహ్రూ హితవు

దిల్లీ, జనవరి 12: "గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీలాంటి భారతి ఋషీశ్వరులు ప్రపంచానికి ప్రేమ, సహజీవన సందేశాన్ని అనుష్ఠించినప్పుడే భారత పురోభివృద్ధి సాధ్యం అవుతుంది" అని ఏనిమిది శతాబ్దంలో యిక్కడి సర్వకలాశాలను సందర్శించిన చైనా యాత్రికుడు హ్యూన్‌త్సాంగ్. అవశేషాలను స్వీకరిస్తూ శ్రీ నెహ్రూ చెప్పారు.

ఈ అవశేషాలను చైనా ప్రజల తరఫున, ఏటైలానా సమర్పించారు. దీనితో బుద్ధుని 2500 వ నుపరినిర్వాణ ఉత్సవాలు సరాకాష్ఠ అందుకున్నాయి.

ఈ ఉత్సవానికి బీహార్ గవర్నర్ శ్రీ ఆర్. ఆర్. దివాకర్ అధ్యక్షత వహించారు.

హ్యూన్‌త్సాంగ్ స్మారక మందిర నిర్మాణానికి దలైలామా నూరు లక్షల ఎన్నులను (అయిదు లక్షల రూపాయల పైచిలుకు) బహూకరించారు.

ఈ ఉత్సవాలకు లక్షమంది పైచిలుకు జనం వచ్చారు.

శ్రీ నెహ్రూ యింకా ఈవిధంగా చెప్పారు: "ఇక్కడ సమావేశమైన వారిలో ఎందరు, యీ ఉత్సవ ప్రాముఖ్యాన్ని అవగాహన చేసుకున్నదీ తెలియదు. 13 వందల సంవత్సరాలనాటి యీ నలందా విశ్వవిద్యాలయం విశ్వవిఖ్యాతినార్జించుకున్నది. విజ్ఞానోపార్జనకు, అనేక దూర దేశాలనుంచిగూడా ఎందరో విద్యార్థులు యీనలందలో శిక్షణపొంది నిష్ణాతులైనారు. ఆవిధంగా హిమాలయాలను దాటివచ్చినవారిలో హ్యూన్‌త్సాంగ్ ఒకరు. వీరు ఏడుసంవత్సరాల పాటు అఖండదీక్షతో యిక్కడి విశ్వవిద్యాలయంలో శుశ్రూష చేశారు. ఈయన భారతదేశంలో 14 సంవత్సరాలు గడిపి, తిరిగి స్వదేశంఅయిన చైనాకు వెళ్ళిపోయారు. తమతో అనేక ఉద్గ్రంథాలనుకూడా తీసుకొనివెళ్ళి, చైనాభాషలోనికి అనువదించారు. ఈ కారణంచేత చాలా మూలగ్రంథాలు మనకు ఇప్పుడు కరవైనాయి.

ఈరోజున చైనాప్రభుత్వంఅమూల్య సంపదను భారతదేశానికి బహూకరించింది.

"మనస్నేహం ఆర్థిక ప్రధానమైనది కాదు. సంస్కృతి, మతం, దీనికి ప్రాతిపదిక.

"ఇక మనలను యీ రోజున ఎదుర్కొంటున్న బహుళ సమస్యలను పరిశీలిద్దాము. బుద్ధుడు, మహాత్మా గాంధీ ప్రపంచించిన మహత్తర ఆశయాలను అనుసరిస్తేనే మనం విజయులము అవుతాము. వీటిని విస్మరించేపక్షంలో, పతితులము కాకతప్పదు. యుద్ధభీతి యీనాడు ప్రపంచంఅంతటా అలముకున్నది. క్రోధ, ద్వేషాలు పెచ్చుమీరిపోయాయి. బుద్ధ, గాంధీల పవిత్రవాణి, ప్రేమ, సహజీవనసందేశమే మన మహత్తుల బోధలను అనుష్ఠించినప్పుడే మనము పురోగమించేందుకు సాధ్యం అవుతుంది."

అకాలీలకు కాంగ్రెస్ టికెట్లు

యోగ్యత ప్రధానమని అధిష్ఠానవర్గ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 12: సంజాయిషీకుగాని, లోబడుటకు గాని, అకాలీలకు కచ్చితంగా కొన్ని స్థానాలను నిర్దేశించే ప్రసక్తి ఎంతమాత్రం లేదనీ, సమకటి అకాలీలకు, వారివారి యోగ్యతలను పరిశీలించి, కాంగ్రెస్ టికెట్లను యివ్వటం జరుగుతుందనీ కాంగ్రెస్ అధిష్ఠానవర్గం, అకాలీ నాయకులకు స్పష్టంచేసినట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

సిక్కులు అధిక సంఖ్యలోఉన్న నియోజకవర్గాలలో తమకు 49 శాసనసభా స్థానాలను, 7 లోక్‌సభ స్థానాలను కేటాయించాలని అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ కోరినందుకు అధిష్ఠానవర్గం తీవ్ర దృక్పథాన్ని ప్రదర్శిస్తున్నదని యీ వర్గాలు నెబుతున్నారు.

బొంబాయినుండి కృష్ణమీనన్ పోటీ

న్యూఢిల్లీ, జనవరి 12: బొంబాయి నుండి కాంగ్రెసు తరఫున లోక్ సభకు పోటీచేసేవారిలో శ్రీ కృష్ణమీనన్, శ్రీ మొరార్జీ దేశాయ్, ఖందూ బాయ్ దేశాయ్, శ్రీ పటాస్కర్ లు ఉన్నారు. శ్రీ కృష్ణమీనన్ బొంబాయినగరఉత్తర ప్రాంతమునుండి పోటీ చేస్తారు. ఈయనకు పోటీగా ప్రజాసోషలిస్టు పక్షం తరఫున శ్రీ పీటర్ అల్వారెజ్ పోటీచేస్తున్నారు. ఇదే స్థానానికి ప్రస్తుతం గోవా జైలులో ఉన్న మాజీ ప్రజాసోషలిస్టు పక్ష నాయకుడు శ్రీ మధులిమయే లోహియా సోషలిస్టు పక్షం నిలపాలని ప్రయత్నిస్తోంది.

సూరత్ నగరం నుండి శ్రీ మొరార్జీ, అహమ్మదాబాద్ నుండి శ్రీ ఖందూభాయ్ దేశాయ్, పూనానుండి శ్రీ గాడ్గిల్ పోటీ చేస్తున్నారు.

మరట్వాడానుండి కాంగ్రెసు తరఫున పోటీచేసే వారిలో స్వామిరామానంద తీర్థ, మాజీ హైదరాబాదుమంత్రి శ్రీ దిగంబరరావు బిందూ ఉన్నారు.

గయానాలో బ్రిటిష్ అక్రమాలు

జార్జిటౌన్, జనవరి 11: బ్రిటిషు గయానాలో ప్రజాస్వామ్యాన్ని బ్రిటిషు పాలకులు సమూలంగా నాశనం చేస్తున్నారని ప్రజాభ్యుదయ పక్షం ప్రకటించింది.

ఈ యేడాదికి బ్రిటిషు పాలకులు ఏర్పాటు చేస్తున్న ఎన్నికలలో అనేక మందికి వోటుచేసే అధికారం వినియోగపడకుండా నివారించాలనీ, పరిపాలనాధికారాన్ని పూర్తిగా లండను వలసశాఖ హస్తగతం చెయ్యాలనీ, తమ పక్షానికి లభించే బలాన్ని నిర్మూలించాలనీ దురుద్దేశంతో బ్రిటిషు పాలకులు 1947 లో నిర్ణయమయిన నియోజకవర్గాల సరిహద్దులను మార్చి, కొత్త ఎన్నికల విధానం అంటూ ఒకటి అమలు జరుపుతున్నారని ఈ పక్షం ఆరోపించింది. ఈ ఉద్దేశముతోనే ప్రజలకు ఇష్టం లేకపోయినా కొత్తరాజ్యాంగాన్ని అమలు జరుపుతున్నారుట.



ఫిలిప్పీను, సహకార శాఖాధికారులు శ్రీ ఐసిడ్రో, శ్రీమతి డయొనీషియా, ఇటీవల గుంటూరులో శిల్ప పారిశ్రామిక సహకార కర్మాగారం నిర్మించినప్పుడు.

అంబర్ నరఖా విద్యాలయం (బనగానపల్లె) రెండవ వర్గం: ఎడమనుంచి కూర్చున్నవారు: భాషం ఫీరా (కర్రపని శిక్షకుడు), లింగన్న (శిక్షకుడు), రసరం ఇక్ (శిక్షకుడు), వెంకేకంటి వెంకటసుబ్బయ్య (జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు), పి. వి. రాఘవన్ (ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్), డి. దశరథరామయ్య, (ప్రధాన శిక్షకుడు), డి. నారాయణరావ్ (శిక్షకుడు), పి. వి. నరసింహారావు, ఎ. రాధాకృష్ణమూర్తి.

నిడుబ్రోలులో జనవరి 4 నుంచి నిర్వహిస్తున్న భారత సేవక్ సమాజ్ సంఘ సేవికల శిబిరం—కూర్చున్నవారిలో ఎడమనుంచి రెండవవారు గుంటూరు స్త్రీల కళాశాల ప్రధానాధ్యాపకురాలు శ్రీమతి అమ్మణి అమ్మాళ్, మూడవవారు శ్రీమతి భారతీదేవి రంగా.

స్త్రీలపై ఫ్రెంచి సైనికుల కాల్పులు

జూనిస్, జనవరి 12: ఆల్జీరియా సరిహద్దులలోని పొలాలలో పనిచేసే ట్యూనిషియా స్త్రీలపై ఫ్రెంచి వైమానికదళం మరణపాకులు ప్రేల్చిందని ట్యూనీషియా ప్రభుత్వం ప్రకటించింది. ఇందువల్ల ఒకరుమరణించారు; నలుగురు గాయపడ్డారు. ఈ కాల్పుల విషయం ఏమీ తెలియదని ఇక్కడి ఫ్రెంచి రాయబార కార్యాలయ ప్రతినిధి అన్నారు. కాని రాయబార కార్యాలయం విచారణ జరిపిస్తోంది.

ఫ్రాన్సులో పనిచేసే ఆల్జీరియా ప్రజలంతా ఆల్జీరియా సమస్యను సమీక్షించే సమయంలో ఒక వారం రోజులు సమ్మెచేయమని కోగుతూ విప్లవనాయకులు కరపత్రం పంచిపెట్టారు. ఇదే విధంగా ఆల్జీరియాలో కూడా సమ్మెకొనసాగుతుంది. ఈ సమస్య చర్చకు ఇంకా సమితి తేదీని నిర్ణయించలేదు.

రిపబ్లిక్ రోజున వైమానిక విన్యాసాలు

న్యూఢిల్లీ, జనవరి 12: భారత రిపబ్లిక్ వార్షికోత్సవంనాడు జరిగే సైనిక విన్యాసాల ప్రదర్శనలలో, 28 జాంపైల్ ఫైటర్ విమానాలు 16 తోఫానీ విమానాలు నాలుగేసి చొప్పున పదకొండు వరుసలుగా ఎగురుతూ పాల్గొంటాయని అధికార ప్రకటన తెలుపుతోంది.

ఈమారు ప్రదర్శనాలలో "పారవైమానికదళం" కూడా వైమానిక విన్యాసాలలో పాల్గొంటుంది.

యుగోస్లావ్ ప్రతినిధి బహిష్కరణ

ఆల్బేనియా ప్రభుత్వచర్య

బెల్గ్రేడ్, జనవరి 12: తిరానాలోని యుగోస్లావియా రాయబార కార్యాలయం ప్రథమకార్యదర్శి శ్రీ వూబిక్‌ను దేశంనుండి బహిష్కరిస్తూ ఆల్బేనియా ప్రభుత్వం కారణంలేకుండా ఉత్తరువు జారీ చేసిందనీ, ఇందుకు యుగోస్లావియా నిరసన తెలియజేస్తుందనీ యుగోస్లావ్ వార్తాసంస్థ తెలియజేసింది.

ఈశాన్యరైల్వే సమ్మె ప్రకటన

గోరఖ్‌పూర్, జనవరి 13: తమ కోరికలను అధికారులు అంగీకరించకపోతే, ఫిబ్రవరి 24 నుంచి రైల్వే అంతటా సమ్మెచేయాలని ఈశాన్యరైల్వే నుజ్దూర్ యూనియన్ నిశ్చయించింది. ఈ సంఘం శ్రీ జస్వంత్ సింగ్ అధ్యక్షతన సమావేశమైంది. సమ్మెను ఈ సంఘ కార్యదర్శి వ్యతిరేకించారు. తూర్పు నుంచిసంఘ కార్యదర్శి సమ్మెకు అనుకూలంగా మాట్లాడారు.

జాతీయ సంగీత సదస్సు

న్యూఢిల్లీ, జనవరి 13: సంగీత నాటక పరిషత్తు, న్యూఢిల్లీలో జాతీయ సంగీత సదస్సును ఏర్పాటుచేస్తుందని తెలుస్తున్నది.

హిందూస్థానీ, కర్ణాటక సంగీత రీతులలో ప్రముఖ గాయకులు, విద్వాంసులు యీ ఉత్సవాలలో పాల్గొంటారు.

కార్యక్రమ నిర్వహణకు, పరిషత్తు అధ్యక్షుడు న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ అధ్యక్షులుగా ఒక ఉపసంఘం ఏర్పాటు అయింది.

ఇక 10 ఏళ్లలో వ్యభిచార నిర్మూలనం

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఆశాభావం

గౌహతి, జనవరి 13: తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలం ఆఖరు నాటికి వ్యభిచార గృహాల నిర్వహణ వంటి దుర్వృత్తులు పూర్తిగా సమసిపోగలవని కేంద్ర సాంఘిక సంక్షేమమండలి అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ నేడు విలేఖరులతో ప్రసంగిస్తూ తమ ఆశాభావం వెలిబుచ్చారు.

పతితస్త్రీల సముద్ధరణకై సంక్షేమ మండలి, కార్యక్రమం రూపొందించిందనీ, దీనిప్రకారం 10లక్షలమందికిపైగా నాని శిక్షణ ఇస్తారనీ, ఇతర కొలదివారో పాఠాలు కూడా అన్వేషిస్తారనీ ఆమె పేర్కొన్నారు. ద్వితీయ ప్రణాళికా కాలంలోనే 430 ప్రాథమిక సముద్ధరణ కేంద్రాలు నెలకొల్పుతామని. ఈ కార్యక్రమాల అమలులో అనధికార సంస్థలు ప్రముఖ పాత్ర వహించాల్సి వుందని చెప్పారు.

నిన్న అస్సాంలో ఒక ప్రాథమిక కేంద్రం ప్రారంభించారు. ఈ నెల 29 వ మద్రాసులో మరొక కేంద్రానికి ప్రారంభం జరిగింది.

ఆయుధ సామగ్రికి యుగోస్లావ్ విజ్ఞప్తి

వాషింగ్టన్, జనవరి 13: కిందటి జూలైలో నిలిపివేసిన ఆయుధసామగ్రి పంపడం తిరిగి ప్రారంభించాలని యుగోస్లావియా ప్రభుత్వం ఇప్పటికీ అనేక సార్లు అమెరికాను విజ్ఞప్తి చేసినట్లు, అమెరికా విదేశాంగ శాఖాధికారి ఒకరు తెలిపారు.

లోకసభకు తమిళ కాంగ్రెస్ అభ్యర్థులు

ప్రస్తుత సభ్యులలో 11 మందికే స్థానం

న్యూఢిల్లీ, జనవరి 13: తమిళనాడు నుండి లోకసభకు పోటీ చేయాలని కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం వారు ఇంతవరకు నిర్ణయించిన 34 మందిలో మంత్రులు శ్రీ సి. వి. అలగేశన్, టి. టి. కృష్ణమాచారి, శ్రీమతి మరగతం చంద్రశేఖరన్ లను కలుపుకొని ప్రస్తుతం లోక్‌సభ సభ్యులుగా వున్నవారిలో పదకొండు మంది వున్నారు. ప్రస్తుతం సభ్యులుగా వుంటూ మళ్ళా పోటీచేసేవారిలో ప్రముఖులు డాక్టరు పి. సుబ్బరాయన్, శ్రీ ఆర్. వెంకట్రామన్ మొదలగువారున్నారు. హరిజనులుగాని, గిరిజనులుగాని ఏడుమందికి అభ్యర్థిత్వం లభించింది.

కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం మధ్య ప్రదేశ్ నుండి లోకసభకు, శాసనసభకు పోటీచేయవలసిన వారి పేర్లను కూడా కొన్నింటిని ప్రకటించారు. మహారోసల జాబితాలో అయిదుగురు మాత్రం క్రొత్తవారు. సేఠ్ గోవిందదాస్, శ్రీ అమరసింగ్ పటేల్, మహారాజకుమార్ చంద్రశేఖరేశ్వర్ శరణ్ సింగ్ ప్రభృతి ప్రముఖుల పేర్లు జాబితాలో వున్నాయి.

ఇజ్రేలీ సైన్య కేంద్రీకరణ

అమ్మన్, జనవరి 12: జోర్డాన్ సరిహద్దుల సమీపంలో ఇజ్రేలీ తన సైన్యాన్ని కేంద్రీకరిస్తున్నదని జోర్డాన్ ప్రభుత్వం చేసిన ఫిర్యాదు పరిశీలించుటకు, సమితి కార్యదర్శి సూచనపై సమితి పర్యవేక్షకులు పరిశోధన ప్రారంభించారు.

వైమానికుల ఎన్నిక రాజకీయాలు

హెల్సింకీ, జనవరి 11: ఫిన్లాండ్ 25 మంది సభ్యులు 12 కూటమి అభ్యర్థులను ఎన్నికలలో పోటీచేయుచున్నారు. ఈ అభ్యర్థులు: కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు, కమ్యూనిస్టు, సోషలిస్టు, జన సంఘం, లోకసేవా సంఘం. ఇవిగాక స్వతంత్రులు పోటీచేస్తున్నారు. కాంగ్రెసు అభ్యర్థులను నెలకొల్పుతున్నది. కాంగ్రెసు 208 కార్యకర్త స్థానాలకు 26 లోకసభ స్థానాలకు పోటీచేస్తున్నది. సి. ఎస్. పి 110 కమ్యూనిస్టు 35 జన సంఘం 50 సోషలిస్టు 15, లోకసేవా సంఘం 50, స్థానాలకు పోటీచేయవచ్చును. అభ్యర్థుల జేర్పును ఈ పార్టీలు వచ్చేవారం ప్రకటించవచ్చును కుంటున్నారు. లోకసేవాసంఘం ముఖ్యంగా ఉద్యోగ కర్మాలక జిల్లాలో పోటీచేయవచ్చును. ప్రధాన పత్రికలు ఎన్నికప్రచారాలకు ఎంటానికి కాంగ్రెసు తమలోతి గా దాలేకుండా పక్షమత్యంగా వుండటానికి కృషిచేస్తున్నాయి. ముర్కోణపు పోటీ నివారణకు కమ్యూనిస్టులు పి. ఎస్. పి. లోక సేవా సంఘం, స్వతంత్రులతో రాయబారములు మొదలు పెట్టినట్లు తెలుస్తుంది. కానీ ఫలితం ఏమీ కనబడటంలేదు. కాంగ్రెసువారిలో కూడ తగాదాలు మాయలేదు. నాయకత్వం ఎన్నికలో తనకు ఓటుచేసిన 22 గురికి టికెట్టు ఇవ్వలేదని హనుమంతయ్య అంటున్నారు. పార్టీలో ఐకమత్యం దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల నిర్ణయం జరిగిందని

కొలంబో రాజ్యాల ఆర్థిక సలహా సంఘం

కొలంబో, జనవరి 12: కొలంబో రాజ్యాలకు కొనసాగ ఆర్థిక సలహా సంఘం, ప్రత్యేకంగా యిక్కడ పనిచేయనుంది. శ్రీలంక ప్రధాని శ్రీ బండారునాయకే అధ్యక్షులవారు.

(శ్రీలంక, భారతదేశం, పాకిస్థాన్, ఇండోనేషియా, బర్మా, మలేషియాల నుంచి ప్రతినిధివర్గాలు దీనిలో పాల్గొన్నాయి.

ఈ సమావేశంలో ప్రాథమిక చర్చలు జరిగాయనీ, బాయిల్ ప్రతిపాదనపై మూలంగా ఉత్పన్నమైన రవాణా యిబ్బందులను ప్రతినిధులు చర్చించారనీ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ సంఘం 10, 12 రోజుల్లో మళ్ళీ సమావేశం అవుతుందని తెలిపారు.

ఈ దేశాలు పరస్పర ఆర్థిక సహకారంపై, యిబ్బందుల గోల్సు తీయాలని చెప్తారు.

బ్యాంకింగ్ సంస్థల చట్టం అమలు

న్యూఢిల్లీ, జనవరి 14: బ్యాంకింగ్ సంస్థల నవరణచట్టం 14 వ తేదీనుంచి అమలులోకి వస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది.

ప్రదేశ్ కాంగ్రెసు ప్రాంతీయ సంఘం ప్రతినిధి అంబున్నారు.

నూరారు కోటిమంది ఓటర్లు 11,500 పోలింగ్ కేంద్రాల ద్వారా 208 మంది ప్రతినిధులను శాసన సభకు, 26 గురిని లోకసభకు ఎన్నుకోవలసి ఉంది.

పాత్రుడుగారి 'బాలసంజీవిని' (Regd)
పిల్లల లివర్ అండు స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డా. పిల్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు
19, దక్షిణ మాడావీధి, మైలాపూరు, మదరాసు-4. Phone : 71354.
బ్రాంచీ: 7, పారంగపాణి కోవిల తూర్పువీధి, కుంబకోణం.
అన్ని మందుల షాపులలోను దొరుకును.

వజ్రములు, బంగారు, వెండి, నగలకు ప్రఖ్యాతిగలవారు
వీకంసీ
నేతాజీబోస్‌రోడ్ మద్రాసు-1
జ్యూయలర్సు
ఆదివారము తెరచియుండును
పనిచేయుకాలము: పగలు 10 గం॥ నుండి సా॥ 7 గంటల వరకు

If a Swiss Watch then
CAMY
శ్రేష్ఠతలో మొదటిది. అందంలో మొదటిది. ప్రపంచంలో కేమీ ఎన్నుకోదగిన ఉత్తమమైనవాచి
* * *
'కేమీ' వాచి ధరించి, ఖుషీగా వుండండి.
పెద్ద వాచి షాపుల్లో అందమైన అనేక నమూనాల్లో లభించును.
Nua, 352


తెల్లని వెంట్రుకలు లేకుండాచేస్తుంది
పురుషులకు స్త్రీలకు ఇది ఆదర్శప్రాయమైనది. టెలోటా కేశములను నలుపు చేసి, చాలా సంవత్సరములు యువకులుగా కనుపించజేస్తుంది.
టెలోటా
హెయిర్ డార్కెనర్
LOOK 10 YEARS YOUNGER
TELOTA
వివర నమితికకు వ్రాయుడు....
డిస్ట్రిబ్యూటర్లు:
జి. అధెర్‌టన్ అండ్ కంపెని ప్రయివేట్ లిమిటెడ్
బొంబాయి.1. కలకత్తా. ఢిల్లీ. మద్రాసు.
హెడ్ క్రీమ్
ADVERTS

మీ పిల్లలకు ఆరోగ్యము, బలము
పిల్లలు తమ శక్తిని అతిక్రమంగా వ్యయం చేసుకుంటారు. మ్యాటు వలి పిల్లను. ఆటలవల్లను వారి బలం త్వరగా వ్యయమవుతుంది. ఈ శక్తిని పూర్తి చేయడానికీ, దరిమిలా ఎదుగుదలకూ, ఆపనత్వాలను తోడ్పడడానికీ, తోటన వేళలోనూ రాత్రిళ్లు వదుకొనబోయే ముందున్నూ వారికి "ఓవల్‌టైన్" పానీయం క్రమం తప్పకుండా అలవాటు చేయండి.
"ఓవల్‌టైన్"లో పరిశుద్ధమైన ఆహార ద్రవ్యములూ, అవసరమైన విటమినులూ చేర్చబడ్డాయి. అది చాలా పుష్టికరమైనది. జీర్ణకారి. ఇతర ఆహారాలుగూడా సులభంగా జీర్ణమయ్యేందుకు తోడ్పడుతుంది
పిల్లలకు "ఓవల్‌టైన్" దానన, రుచీ ఇష్టము.

సిలోన్ రేడియో మీద ఓవల్‌టైన్ అమెచూర్ కాంక్షేపం వినండి. (హిందీ. 41.72 మీటర్లు) శనివారములు రాత్రి 8 నుంచి 8-30 గం. టు (ఇంగ్లీషు - 9520 కిలో సైకిల్సు, 31 మీటర్లు) ఆదివారములు రా. 8 నుంచి 8-30 గం. టు.
ప్రతి డబ్బాలో ఆరోగ్యంవున్నది
ఓవల్ టైన్
డిస్ట్రిబ్యూటర్లు:
గ్రాహమ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
JV.500

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.